Visakha Samacharam
MINI
FUNCTION HALL
@100P/5K
99487 49799

Postal License No. VSP / 96/ 2021 - 23
VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 71 విశాఖపట్నం, 22 డిసెంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## చిన్నారుల భద్రతకు సమిష్టిగా పనిచేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్నారుల భద్రత కోసం సమిష్టిగా పని చేయాలని నగర పోలీసు కమీషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ అన్నారు. ఏయూ న్యాయ కళాశాల, విశాఖ పోలీసు శాఖ సంయుక్తంగా నిర్వహించిన పోక్సో చట్టంపై మూట్ కోర్టు ప్రజెంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ మాట్లాడుతూ యువతతో కలసి పని చేస్తామని, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. న్యాయ విద్యార్థులు సామాజిక బాధ్యతతో నడచుకోవాలన్నారు. నేటి యువత కార్పొరేట్ కొలువులకు ఆసక్తి చూపుతున్నారని, పేదలకు, ఆపన్నులకు సేవ చేయడంలో కలిగే సంతృప్తి ఎంతో విలువైనదన్నారు. చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు సంఘటనల్లో అవసరమైన ఆధారాలు సేకరించి, న్యాయస్థానాలలో రుజువు చేయడం, నిందితులకు శిక్షలు పడే విధంగా చేయడం ఎంతో అవసరమన్నారు. పోలీసులు బాధ్యతలు పెరిగి పోతున్నాయని, అయినా వీరు ఎంతో పటిష్టంగా విచారణ చేస్తూ వేగవంతంగా ఆధారాలను సేకరించడం జరుగుతోందన్నారు. యువతలో చైతన్యం పెంచే విధంగా ఇటువంటి

(మిగతా 2లో)

## దివ్యాంగుల సంక్షేమమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం : ముత్తంశెట్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి నియోజకవర్గంలో గురువారం రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహా రావు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలీమ్ కో జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో తగరపువలస ఫుట్ బాల్ గ్రౌండ్లో జరిగిన దివ్యాంగుల ఉపకరణముల పంపిణీ కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో దివ్యాంగులను సకలాంగులుగా సమానత్వంగా చూడాలని వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాపకరముగా చేపట్టిన వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు వారు ప్రసంగిస్తూ 25 లక్షల రూపాయల వరకు ఈ కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ బీమా లబ్ధిదారుడికి చేకూరుతుందని దేశంలో ఇంత పెద్ద ఉచిత భీమా పథకం లేదని అన్నారు. కార్యక్రమానికి వచ్చిన లబ్ధిదారులు ప్రతిఒక్కరూ పేరును నమోదు చేసుకోవాలని వీరికి ఉపకరణములు 6 నుంచి 8 వారాల లోపల ప్రభుత్వము అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వయోవృద్ధులు, దివ్యాంగుల

(మిగతా 2లో)

## అయోధ్యలో మహోఘట్టానికి వేగంగా ఏర్పాట్లు

### 400 మంది సాధువులు, ఆధ్యాత్మిక గురువులు



ఉత్తర్ ప్రదేశ్‌లోని ఫైజాబాద్ జిల్లాలో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకుంటున్న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి యోగీ ఆదిత్యనాథ్ సర్కార్ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. జనవరి 22న జరిగే ఈ మహోఘట్టానికి ప్రధాని మోడీతో పాటు పలువురు జాతీయ స్థాయి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరు కానుండగా వీరితో పాటు వివిధ వర్గాలకు చెందిన 400 మంది సాధువులకు కూడా ఆహ్వానాలు పంపినట్లు ఆలయ ట్రస్ట్ ప్రకటించింది.

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామ్ లల్లా విగ్రహాల ప్రతిష్టాపనతో పాటు పలు కార్యక్రమాల్ని ట్రస్ట్ ప్లాన్ చేస్తోంది. వీటికి అన్ని సంప్రదాయాలకు చెందిన 400 మంది సాధువులకు ఆహ్వానాలు పంపుతున్నట్లు ట్రస్ట్ తెలిపింది. వీరితో పాటు దేశ ప్రతిష్టను ఇనుమడింపచేస్తున్న పలువురు ప్రముఖులకు కూడా ఆహ్వానాలు పంపుతున్నట్లు వెల్లడించింది. అలాగే అయోధ్యలో జరుగుతున్న

(మిగతా 2లో)

## 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు నడయాడిన ఈ పుణ్య భూమికి మన జగనన్న రావడం మన అందరి అదృష్టం, ఆ విప్లవ వీరుడి పేరుతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు చేసిన మన సీఎంకి ధన్యవాదాలు. గిరిజన ప్రాంత ప్రజలకు కనీస అవసరాలు తీరుస్తూ మన గిరిజన హక్కులు కాపాడుతున్న మన అభినవ అల్లూరి జగనన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు వందేళ్ళు చల్లగా ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను, మీ విజనరీ లీడర్‌షిప్‌లో

(మిగతా 2లో)

## దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన గనులుగా ఎన్ఎల్‌సి ఇండియాకు మైన్స్ అవార్డు

**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** డైరెక్టర్ (గనులు), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (గనులు) మరియు మైనింగ్ బృందంతో పాటు ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సిఐఎల్) సిఎండి ప్రసన్న కుమార్ మోటుపల్లి బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నుండి 13 ప్రతిష్టాత్మక స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా మరియు బొగ్గు మంత్రిత్వ శాఖలోని ఎఎస్ & ఎన్ఎ ఎం నాగరాజు సమక్షంలో నవరత్న సిపిఎస్‌యు యొక్క బొగ్గు మరియు లిగ్నైట్ గనుల అసాధారణ పనితీరుకు ఈ అవార్డులు లభించాయి.

బొగ్గు మరియు లిగ్నైట్ గనుల అసాధారణ పనితీరును గుర్తించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకమైన స్టార్ రేటింగ్ అవార్డులను ఇక్కడ ఒక వేడుకలో ప్రదానం చేసింది. పరిశ్రమ ప్రమాణాలను పెంపొందించడంలో దృఢమైన నిబద్ధతతో, మంత్రిత్వ శాఖ కీలక ప్రమాణాలలో పనితీరును మెరుగుపరచడానికి, స్థిరమైన వృద్ధి మరియు అభివృద్ధికి బాధ్యతాయుతమైన బొగ్గు మైనింగ్ పద్ధతులను ప్రోత్సహించడానికి చక్కగా నిర్వచించబడిన యంత్రాంగాన్ని అమలు చేసింది.

2018-19 సంవత్సరానికి, ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ యొక్క మైన్ I మరియు మైన్ II స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నాయి. 2019-20లో, ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క మైన్ I, మైన్ II మరియు మైన్ ఐఎ వారి పనితీరుకు సత్కరించబడ్డాయి. 2020-21లో, ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క మైన్ II, మైన్ I, తలాబిరా II డ III కోల్ ఓసిపి మరియు బార్సింగ్‌సర్ లిగ్నైట్ మైన్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నాయి. 2021-22లో, ఎన్ఎల్‌సిఐఎల్ యొక్క మైన్ I, మైన్-II, బార్సింగ్‌సర్ లిగ్నైట్ మైన్ మరియు తలబిరా II డ III బొగ్గు ఓసిపి వారి పనితీరుకు అవార్డు పొందాయి.

మైన్-I మరియు ఐఎ 2019-20 మరియు 2020-21 సంవత్సరాలకు దేశంలో నెం.1 గనులుగా గుర్తించబడ్డాయి.

ఈ సందర్భంగా శ్రీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, "ఈ 13 అవార్డులు ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్‌కు చెందిన అన్ని మైన్స్ ద్వారా సంవత్సర ప్రాతిపదికన అందుకోవడం ఉత్తమమైన మరియు స్థిరమైన మైనింగ్ పద్ధతులను ప్రోత్సహించడానికి మరియు పరిశ్రమ ప్రమాణాలను పెంపొందించడానికి ఎన్ఎల్‌సిఐఎల్ చేస్తున్న కృషికి గుర్తింపు" అని అన్నారు.

"బొగ్గు మరియు లిగ్నైట్ మైనింగ్‌లో అత్యుత్తమంగా దృష్టి సారించినందుకు బొగ్గు మంత్రిత్వ శాఖకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కార్యాచరణ సామర్థ్యం, భద్రత మరియు పర్యావరణ సుస్థిరత పట్ల మా అంకితభావాన్ని

13 అవార్డులు గెలుచుకున్న ఎన్ఎల్‌సిఐఎల్



కొనసాగించడానికి ఈ అవార్డులు మమ్మల్ని ప్రోత్సహిస్తాయి, "అని సిఎండి, ఎన్ఎల్‌సిఐఎల్ జోడించారు.

ఎన్ఎల్‌సిఐఎల్, సీఎండీ సురేష్ చంద్ర సుమన్, డైరెక్టర్ (గనులు), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎ. రాజశేఖర రెడ్డి, శ్రీనివాస్ జి. జాస్పర్ రోజ్ ఐఎస్ మరియు జెసి మజుందార్, వివేకానందన్, Mine-I చీఫ్ జనరల్ మేనేజర్ సంజీవితో పాటు R, GM/Mine-II, అభయ్‌భగత్, జీఎం/తలబిరా II & III, ఓసిపి, గోవిందరాజన్ ఆర్, సిఎం/డిఎం సెక్ట్., ఎస్‌డబ్ల్యూ బంధేకర్, సిఎం/బిఎల్‌ఎంపి మరియు సుమేష్ కుమార్, సిఎం/ఢిల్లీ కార్యాలయం, ఎన్ఎల్‌సిఐఎల్ అవార్డులు అందుకున్నారు. .

బొగ్గు గనుల అత్యుత్తమ పనితీరును గుర్తించి వాటికి గుర్తింపునిచ్చేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ స్టార్ రేటింగ్ విధానాన్ని రూపొందించింది. స్టార్ రేటింగ్ విధానం ఏడు సమగ్ర మాడ్యూల్స్‌లో స్టార్ రేటింగ్ ప్రమాణాలను వివరిస్తుంది: "మైనింగ్ కార్యకలాపాలు, పర్యావరణ కారకాలు, సాంకేతికతలను స్వీకరించడం-ఉత్తమ మైనింగ్ పద్ధతులు, ఆర్థిక పనితీరు, పునరావాసం & పునరావాసం, కార్మికులకు సంబంధించిన సమ్మతి మరియు భద్రత & భద్రత."

స్టార్ రేటింగ్‌లు ఫైవ్ స్టార్ నుండి నో స్టార్ వరకు స్కేల్‌లో ఇవ్వబడ్డాయి, ప్రతి మైన్ విజయాలను సమగ్రంగా అంచనా వేస్తుంది. బొగ్గు గనులు భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు మరియు మిశ్రమ గనులు అనే మూడు విభాగాల క్రింద అంచనా వేయబడతాయి. ప్రతి పారామీటర్‌కు రేటింగ్ ఇవ్వబడుతుంది మరియు వర్తించే అన్ని పారామీటర్‌ల గరిష్ట పాయింట్‌ల మొత్తం, అలాగే స్కోర్ చేసిన పాయింట్‌ల మొత్తం లెక్కించబడుతుంది. 91% మరియు 100% మధ్య స్కోర్ చేసిన గనులు ఐదు నక్షత్రాల రేటింగ్‌ను పొందుతాయి.

గత నాలుగు సంవత్సరాల్లో (2018-19, 2019-20, 2020-21, 2021-22), మొత్తం 68 గనులు 91% కంటే ఎక్కువ స్కోర్ చేసి 5 స్టార్ రేటింగ్‌కు అర్హత సాధించాయి. వాటిలో, 39 గనులు 1వ 2వ & 3వ బహుమతిని పొందాయి. స్టార్ రేటింగ్ కోసం మిక్స్‌డ్ కేటగిరీ కింద ఏ గనులు అర్హత సాధించలేదు.




TOGETHER
WITH OUR FAMILIES
ATHMIYA KALAYIKA 2023
Visakha Aaruvela Niyogi Brahmana Samkshema Sangham
INVITE YOU TO JOIN
FAMILY GET TOGETHER ON
DECEMBER
SUNDAY 24 9AM ONWARDS
2023
Felicitation to Sri Kamaraju Narendra Kumar Garu
Managing Director - Praneeth Group - Hyderabad.
By Sri G V L Narasimha Rao Garu
Hon'ble Member of Parliament (Rajya Sabha)
Guest : Sri Karumuru Venkat Pradeep Garu
AASHIRVAD RAILWAY FUNCTION HALL
DHARMA NAGAR - THATICHETLAPALEM - VIZAG
@ Lunch Follows
PRESIDENT S S PRATAP
SECRETARY M KOTESWAR RAO
TREASURER P SATYANARAYANA

## (మొదటి పేజీ తరువాయిలు)

### చిన్నారుల భద్రతకు సమిష్టిగా పనిచేయాలి

కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తద్వారా వ్యవస్థను మరింత మెరుగు పరచడం సాధ్యపడుతుందన్నారు.

కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య రాజ్యలక్ష్మి, ఆచార్య కె.సీతా మాణిక్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ సంఘటలపై న్యాయస్థానాలలో జరిగే వాదనలు నమూనాను (మూట్ కోర్ట్) విధానాన్ని ఏయూ న్యాయ కళాశాల విద్యార్థులు ప్రత్యక్షంగా చేసి చూపారు. బాధితులు, నిందితుల తరుపున వాదోపవాదాలు జరిపే విధానం, న్యాయ మూర్తులకు సాక్ష్యాధారాలను అందించి, నిందితులకు శిక్షపడే పద్ధతులను విద్యార్థులు ప్రత్యక్షంగా చేసి చూపారు. న్యాయస్థానం పనిచేసే విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, ఏయూ సిబ్బంది, న్యాయ కళాశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### దివ్యాంగుల సంక్షేమమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం : ముత్తంశెట్టి

సంక్షేమ శాఖ అధికారి జె.మాధవి స్థానిక ప్రజాప్రతినిధి కార్పొరేటర్ పద్మావతి రామునాయుడు మరియు అలిముకో ప్రతినిధులు డాక్టర్ శ్వేత, జివిఎంసి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఏపీ డి.వై.సంతోష్ కుమార్, జేగుపల్లి ప్రసాద్, ఉప్పాడ నాగేశ్వరరావు, స్థానిక బిజెపి నాయకులు ఉప్పాడ అప్పారావు, శ్రీధర్ అలిమ్‌కో ప్రతినిధులు 600 మందికి పైగా దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని కార్యక్రమం కోఆర్డినేటర్ రుపాకుల రవికుమార్ తెలియజేశారు.

### 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు

విద్యారంగానికి మీరు ఇస్తున్న ప్రాధాన్యతను చూస్తే ప్రపంచ దేశాల ప్రశంశలు కనిపిస్తాయి, పోటీ ప్రపంచంలో బడుగు బలహీనవర్గాల విద్యార్థులు కూడా పోటీ పడాలని మీరు అనేక సంస్కరణలు తీసుకొచ్చారు, గ్లోబల్ లాంగ్వేజ్ ఇంగ్లీషను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారు, డిజిటల్ ఎడ్యుకేషన్ పేదలకు అందుతోంది, విద్యతో పాటు వైద్యానికి అధిక ప్రాధన్యతనిచ్చి మా గిరిజనులకు కూడా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళుతున్నారు, చంద్రబాబు బ్రాకెట్ జీవో 97 తీసుకువస్తే జగనన్న గిరిజనుల పక్షాన నిలబడి అధికారంలోకి రాగానే రద్దు చేశారు, నాడు వైఎస్సార్ హయాంలో అటవీ హక్కుల చట్టం తీసుకొస్తే నేడు జగనన్న నా పాడేరు నియోజకవర్గంలోనే 1,13,000 మందికి 2,27,000 ఎకరాల భూమిపై హక్కు కల్పించిన ఘనత జగనన్నది, సామాజిక న్యాయానికి సంపూర్ణ అర్థం చెప్పిన జగనన్నను మేం ఎప్పటికీ మరువం, మీరు సోషల్ జస్టిస్ రియల్ అంబాసిడర్, పారదర్శక పాలన అందించారు, గడప గడపకూ మన ప్రభుత్వంలో అన్ని సచివాలయాలు సందర్శించాను, మా నియోజక వర్గంలో రూ. 1,251 కోట్లు నేరుగా ప్రజల అకౌంట్‌లో జమ అయ్యాయి, మా నియోజకవర్గంలో బ్రిడ్జి నిర్మాణం, కొన్ని పంచాయతీల పరిధిలో రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలని కోరుతున్నాను. మా గిరిజనులు మీ మేలు ఎప్పటికీ మరువరు, ఏపీ ప్రజలంతా జగనన్న వెంటే ఉన్నారు.

**ధారామణి, ఆశ్రమ పాఠశాల గిరిజన విద్యార్థిని, చింతపల్లి**

అందరికీ నమస్కారం, మా మేనమామ జగన్ మామయ్యా హ్యాపీ బర్త్ డే, మా నాన్న పేద రైతు కావడం వల్ల మమ్మల్ని చదివించడం ఇబ్బందిగా ఉండేది, మీరు సీఎం అయి అమ్మ ఒడి ద్వారా ఆదుకున్నారు. నేనే కాదు నాలాగా వేలమంది విద్యార్థులు చదువుతున్నారంటే అమ్మ ఒడి కారణం, ఒకప్పుడు మా స్కూల్ సరిగా లేదు, మా జగన్ మామయ్య సీఎం అయిన తర్వాత రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి, మా గిరిజన విద్యార్థులంతా మీకు రుణపడి ఉంటాం సార్, మాకు ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చారు, నాకు ఇంగ్లీష్ రాక ఇబ్బంది పడేదాన్ని, నేను ఇప్పుడు ఇంగ్లీష్‌లో చక్కగా మాట్లాడుతున్నాను, బైలింగ్యువల్ టెక్ట్స్‌బుక్స్ చాలా బావున్నాయి, గతంలో స్కూల్‌కు వెళ్ళాలంటే ఇష్టం ఉండేది కాదు కానీ జగన్ మామయ్య సీఎం అవగానే అన్నీ కూడా ఇస్తున్నారు, జగన్ మామయ్య మా గిరిజన బిడ్డలు ఎప్పటికీ మీకు రుణపడి ఉంటారు, మంచి పౌష్టికాహారం ఇస్తున్నారు, రోజుకోరకం మంచి ఆహారం ఇస్తున్నారు, మాకు మంచి ట్యాబ్‌లు ఇస్తున్నారు, ఐఎఫ్‌పీలు ఏర్పాటుచేశారు, మేం చక్కగా చదువుకుంటున్నాం, ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా టాపర్స్‌కు ప్రోత్సాహకం ఇస్తున్నారు, మేం బాగా చదువుకుని మంచి జాబ్ వచ్చేవరకూ మీరే మాకు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నాను మామయ్యా, థ్యాంక్యూ.

### అయోధ్యలో మహోఘట్టానికి వేగంగా ఏర్పాట్లు

ఏర్పాట్లను కూడా ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం కోసం ఆ ప్రాంతంలో తీర్థక్షేత్రపురం నిర్మిస్తున్నట్లు ట్రస్ట్ వెల్లడించింది. ఇందులో ఆరు గొట్టపు బావులు, ఆరు వంటశాలలు, ఓ పది పడకల ఆస్పత్రి, అందులో 150 మంది డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. ఈ డాక్టర్లను దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రప్పిస్తున్నట్లు ట్రస్ట్ పేర్కొంది. అలాగే రామమందిరం ప్రారంభానికి వచ్చే లక్షలాది భక్తులకు భోజన ఏర్పాట్లు కూడా భారీ ఎత్తున చేస్తున్నట్లు వెల్లడించింది.

అలాగే ఈ మహా ఘట్టానికి శంకరాచార్యులందరితో పాటు మహామండలేశ్వరుల్ని, సిక్కు, బౌద్ధ ఆధ్యాత్మిక గురువుల్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్ తెలిపింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వామినీ నారాయణ్, గాయత్రీ పరివార్, మీడియా సంస్థల ప్రతినిధులు, క్రీడాకారులు, రైతుల్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొంది. శిల్పులు గణేష్ భట్, అరుణ్ యోగిరాజ్, సత్యనారాయణ్ పాండే చెక్కిన రామ్ లల్లా విగ్రహాలను ప్రతిష్టిస్తామని ప్రకటించింది. అసలు కార్యక్రమం జనవరి 22నే అయినా దీనికి సంబంధించిన అనుబంధ కార్యక్రమాలు మాత్రం జనవరి 16 నుంచే ప్రారంభమవుతాయని ట్రస్ట్ తెలిపింది.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా సంస్కరణలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని జిల్లా కలెక్టర్ డా॥ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. రైల్వే న్యూ కాలనీ పరిధిలోని కె.ఎస్.ఎం. (కమలా నెహ్రూ) బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కునేందుకు, ఆధునిక విషయాలను తెలుసుకునేందుకు ట్యాబ్లు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. మెరుగైన రీతిలో విద్యనందిస్తూ మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. పిల్లల చదువు తల్లిదండ్రులపై ఆర్థికపరమైన భారం చూపకుండా అమ్మ ఒడి పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని, తొమ్మిది రకాల వస్తువులతో కూడిన జగనన్న విద్యా కానుక, పోషక విలువలతో కూడిన మధ్యాహ్నం భోజన పథకం, బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. విద్యారంగ సంస్కరణల వల్ల విద్యలో నాణ్యత పెరిగిందని, పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. పేదల పిల్లలు చదువుకు దూరం కాకుడూదనే సదాశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక నిధులతో, కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థులు తమ ఆశయాలను నెరవేర్చు కోవాలని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

**రెండో విడతలో 10,562 మందికి ట్యాబ్లు**

రెండో విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎనిమిదో తరగతి చదువుతున్న 10,562 మందికి ట్యాబ్లు వచ్చాయని వాటిని ఈ నెలాఖరు నాటికి అందరికీ అందజేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ తెలిపారు. బైజూస్ కంటెంట్ తో కూడిన ఒక్కో ట్యాబ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.32,088 కేటాయించిందని జిల్లాలో 10,562 ట్యాబ్లకు గాను రూ.33.89 కోట్లను వెచ్చించిందని పేర్కొన్నారు. రెండు విద్యా సంవత్సరాలకు కలిపి రూ.73.48 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. అలాగే జిల్లాలో రెండు విడతల్లో కలిపి ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు 1206 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ పంపిణీ చేశామని తెలిపారు. అలాగే 498 పాఠశాలలకు రెండో విడతలో స్మార్ట్ టీవీలు అందజేసినట్లు డీఈవో వివరించారు.

అనంతరం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఎస్.ఎస్.ఎ. ఏపీసీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ట్యాబ్లు అందజేశారు.

## ప్రాజెక్ట్ డిఆర్ఓపి కింద "సమర్థవంతమైన ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ & రీసైక్లింగ్" ప్యానెల్ చర్చ విశాఖపట్నంలో బలమైన స్పందన పొందింది







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ పొల్యూషన్ కంట్రోల్ అసోసియేషన్ మరియు కియా ఇండియా నగర భాగస్వామి గ్రీన్ ఇనిషియేటివ్స్‌తో కలిసి విశాఖపట్నంలోని పామ్ బీచ్ హోటల్‌లో "ఎఫెక్టివ్ ప్లాస్టిక్ వేస్ట్ కలెక్షన్ & రీసైక్లింగ్" అనే అంశంపై డైనమిక్ ప్యానెల్ చర్చను నిర్వహించాయి. ఆంధ్రప్రదేశ్, ప్రాజెక్ట్ డిఆర్ఓపి (ప్లాస్టిక్ కోసం బాధ్యతాయుతమైన ఔట్‌లుక్‌ను అభివృద్ధి చేయండి) ముగింపు వేడుకలో. 150 మందికి పైగా బలమైన ప్రేక్షకులు హాజరైన ఈ మెగా అవేర్‌నెస్ ఈవెంట్‌లో గౌరవనీయులైన ప్యానలిస్టులు మరియు వాటాదారులు పాల్గొన్నారు, వీరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి బాలమోహన్‌దాస్ Cdr HK చైతన్య, నావల్ ఆఫీసర్స్ రెసిడెన్షియల్ ఏరియా బీ మూర్తి, సహాయ పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రొఫెసర్ ఎజె సోలమన్ రాజు, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఆంధ్రా యూనివర్సిటీబీ డాక్టర్ షిరిన్ రెహమాన్, అధ్యక్షుడు, చైతన్య స్రవంత్, విశాఖపట్నం డాక్టర్ సన్యాసిరావు, అదనపు కమిషనర్ పబ్లిక్ హెల్త్, జివిఎంసి మరియు మిస్టర్ సజల్ జైస్వాల్, డిప్యూటీ మేనేజర్ - సస్టైనబిలిటీ & సిఎస్ఆర్, కియా ఇండియా.

ప్యానల్ డిస్కషన్‌ను మోడరేట్ చేసిన ఐపిసిఎ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కౌశిక శరవణన్, ఐపిసిఎ యొక్క కీలకాంశంపై ఉద్ఘాటించారు.

పర్యావరణ నిర్వహణలో పాత్ర, స్థిరమైన మార్పు కోసం వారి రెండు దశాబ్దాల ప్రయాణాన్ని హైలైట్ చేస్తుంది. ఈవెంట్ విజయవంతమైంది

ఐపిసిఎ ద్వారా అమలు చేయబడిన (విశాఖపట్నంలో) కియా ఇండియా ద్వారా సిఎస్ఆర్ చొరవ అయిన ప్రాజెక్ట్ డిఆర్ఓపి యొక్క దశ 1 పూర్తి మరియు గ్రీన్ ఇనిషియేటివ్స్.

సంపూర్ణ అవగాహన ప్రచారం మరియు వ్యక్తిగతీకరించిన శిక్షణా కార్యక్రమాల ద్వారా, ప్రాజెక్ట్ డిఆర్ఓపి ప్లాస్టిక్ వినియోగం మరియు పారవేయడం పట్ల బాధ్యతాయుతమైన వైఖరిని కలిగించడం లక్ష్యంగా పెట్టుకుంది. 80 నివాస ప్రాంతాలు, 10 వాణిజ్య సంస్థలు మరియు 10 విద్యా సంస్థలతో సహా 100 సంస్థలతో కలిసి, ప్లాస్టిక్ వ్యర్థాల కోసం సమర్థవంతమైన సేకరణ మరియు రీసైక్లింగ్ వ్యవస్థను నిర్మించడం మరియు మూలం వద్ద వ్యర్థాల విభజనను ప్రోత్సహించడంపై ప్రాజెక్ట్ దృష్టి సారించింది.

డిఆర్ఓపి ప్రాజెక్ట్‌లో నమోదు చేసుకున్న అన్ని సొసైటీలు, పాఠశాలలు మరియు వ్యాపారాలకు వేదికపై ఉన్న ప్రముఖులు ప్రశంసల చిహ్నంగా అవార్డులను అందించారు. ఈ వేడుక ప్రాజెక్ట్ యొక్క మొదటి దశను విజయవంతంగా పూర్తి చేయడమే కాకుండా విశాఖపట్నంలో ప్లాస్టిక్ వ్యర్థాల కాలుష్యానికి వ్యతిరేకంగా డ్రైవ్‌ను కొనసాగించడానికి సమిష్టి నిబద్ధతను కూడా సూచిస్తుంది. ప్రాజెక్ట్ డిఆర్ఓపి ప్రస్తుత పనిని కొనసాగించడం, కొత్త భాగస్వామ్యాలను ఏర్పరచడం మరియు రాబోయే దశలను విజయవంతంగా పూర్తి చేయడాన్ని అంచనా వేస్తుంది.

| | |
|---|---|
| **శుక్రవారం 22-12-2023**<br>శోభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం హేమంత ఋతువు<br>మార్గశిర మాసం | |
| **తిథి** | **: శు. దశమి ఉ. 09.45** |
| **నక్షత్రం** | **: అశ్వని రా. 11.02** |
| **వర్జ్యం** | **: రా. 07.13 ల 08.44** |

పంచాంగం

### వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో ఉచితంగా ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు మంజూరు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రతీ అర్హులైన వారికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరుకు దరఖాస్తులు ఇవ్వాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు, కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నరేంద్రమోదీ ఆదేశంతో గత నెల 17 బిర్సాముండా జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా లో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఆరోజు నుండి జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం నేడు

హుకుంపేట మండలం ములియాపుట్ పంచాయతీ గూడ గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం గూడ గ్రామంలో గురువారం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారు అని సికిల్ సెలిమియా వ్యాధి సోకిన వారికి 10,000 రూ ఇస్తుందని ,ప్రతీ గ్రామానికి మంచినీటి సరఫరా కుళాయిలు జలజీవన్ మిషన్ ద్వారా ఇస్తుందని, దేశవ్యాప్తంగా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నాము అని, కరోనా నుండి గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ప్రతీ ఒక్కరికీ 5 కేజీల బియ్యం ఇస్తుంది బీజేపీ కేంద్రంలో మన మోదీ ప్రభుత్వం అని ఆయన అన్నారు, అనంతరం ఆయుస్మాన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ సీనియర్ నాయకురాలు కె పార్వతమ్మ, బీజేపీ రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంతకుమారి, బీజేపీ గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ లకే భాస్కర్, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాలపత్రుడు, బీజేపీ మండల అధ్యక్షుడు గసన్న, బీజేపీ మండల కార్యకర్తలు బాబూరావు, లక్ష్మీ నారాయణ, స్థానిక సర్పంచ్ జ్ఞాన ప్రకాశ కుమారి, స్థానిక లబ్ధిదారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సీఎంకు ధర్మశ్రీ జన్మదిన శుభాకాంక్షలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ కరణం ధర్మశ్రీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం అల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని విశాఖ విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ధర్మ శ్రీ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న కాలంలో కూడా ఈ రాష్ట్రానికి మీరే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర సర్వోత్తమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో వందలాది మంది వైసీపీ శ్రేణులు సమక్షంలో సీఎం వైయస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రజా ప్రతినిధులు నాయకులు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి జన నేత జగనన్నకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.సీఎం వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రజాప్రతిని అంతా కలిసి జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి జననేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత నాలుగున్నర ఏళ్ల కాలంలో కొనసాగించిన సుపరిపాలనకు అద్దం పడుతూ అక్క చెల్లెమ్మలచే రంగవల్లికల కార్యక్రమం భారీగా నిర్వహించారు.పోటీలలో పాల్గొన్న మహిళలకు నగదు బహుమతి ప్రదానం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు వైసిపి ప్రభుత్వం అధినాయకులు గౌరవ సీఎం వైఎస్ జగన్ గొప్ప సుపరిపాలనను తెలియజేస్తూ చర్చా కార్యక్రమం నిర్వహణ సందర్భంగా మాట్లాడిన వక్తలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హరి అన్నదాన కార్యక్రమం నిర్వహణ - వేలాదిగా పాల్గొన్న స్థానిక ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నేడు పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో వందలాది మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రియతమ నేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చింది మొదలు నేటి వరకు సుమారుగా 2.45 లక్షల కోట్ల రూపాయలు పైబడి ప్రజా సంక్షేమానికి వెచ్చించి పేద బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన గొప్ప మానవతా వాది అయిన మన అందరి నేత పుట్టిన రోజు మనం అందరమే కాకుండా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. జన నేత జగనన్నకు ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహణలో భాగంగా కళాశాల మైదానంలో వైసీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగినది. అనంతరం జగనన్న సుపరిపాలనను గుర్తు చేస్తూ సంక్షేమ కార్యక్రమాలపై డెబిట్ కార్యక్రమం నిర్వహించి పాల్గొన్న వారికి ఎమ్మెల్యే నగదు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. అలానే జగనన్న పాలనకు అద్దం పట్టేలా మహిలలచే రంగవల్లిక కార్యక్రమం భారీగా నిర్వహించి పాల్గొన్న ప్రతీ ఒక్క అక్కా చెళ్ళమ్మకు కూడా నగదు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గారు చేతులు మీదుగా వైసీపీ శ్రేణులు అందరి సమక్షంలో భారీ కేక్ కట్ చేసి అందరూ పెద్ద యెత్తున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మూడు మండలాలు మరియు పురపాలక సంఘం వైసీపీ ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, పిఎసియేస్ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 22-12-2023


## 23న వైకుంఠ ఏకాదశి

శ్రీవైకుంఠ మహానగరం, నిత్య విభూతి, పరమ పదము, పరమ ధామము, పరమ వ్యోమ అనే పేర్లతో కీర్తించబడుతుంది. వైకుంఠము అనగా ఎటువంటి దివ్య శక్తులకు కూడా లొంగనిది, తన ప్రాభవాన్ని తగ్గించగల, తప్పించగల ఏ శక్తి దాని ముందర లేవు. ఈ పరమపదం శక్తి అన్ని లోకాల్లో, విభూతులలో, వైభవాలలో తన ప్రత్యేకతను చాటుకుంటుంది. ఎటువంటి వారైనా చివరకు కోరుకొనేది పరమపదాన్నే. పరమపదమునకు మించిన ఉత్తమ స్థానం మరొకటి లేదు. పరమాత్మ తన పరిపూర్ణ పరివారంతో అక్కడ వేంచేసి ఉంటాడు. వైకుంఠ నగరంలో అనంతమైన మణిస్తంభములతో నిర్మించబడిన మహా మణిమండపమున మధ్యలో అన్నిటి కంటే కింద కూర్మనాథుడు ఉంటాడు. అతన్ని ఆధారం చేసుకొని మహా దిగ్గజములు ఈ బ్రహ్మాండాన్ని మోస్తుంటాయి. ఆ దిగ్గజముల మీద అద్భుతమైన మహాపద్మం ఉంటుంది. ఆ మహాపద్మం మీద అనంతమైన పాదములు గల మహా సింహాసనం ఉంటుంది. ఆ సింహాసనం మీద వేయి పడగలతో ఆది శేషుడు విరాజిల్లుతూ ఉంటాడు. అతని పైన పరమాత్మ శయనించి ఉంటాడు.

వైకుంఠానికి వెళ్లినవారందరూ పరమాత్మ సేవ చేయగల అదృష్టాన్ని పొందలేరు. కొందరు మహాకూర్మాన్ని చూస్తారు, మరి కొందరు అష్టదిగ్గజాలను చూస్తారు, ఆపైన మరి కొందరు మహాపద్మాన్ని, మరి కొందరు పరమాత్మ సింహా సనాన్ని చూస్తారు. ఆపైన చేరుకు న్నవారు పరమాత్మను సేవించినా వారిలో కూడా నూటిలో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే పరమాత్మ కైంకర్యా న్ని నోచుకుంటారు. వైకుంఠాన్ని చేరిన ప్రతి వారు పరమాత్మను దర్శిం చలేరు. దర్శించిన ప్రతి వారు ఆయన కైంకర్యాన్ని చేయలేరు. పరమాత్మను సేవించడానికి కావాల్సిన అనన్యమైన భక్తితో కూడుకున్న జ్ఞానము కలవారు. మాత్రమే భగవంతుడిని దర్శించు కోగలరు, సేవించుకోగలరు. ఇటువంటి అనన్యమైన భక్తితో కూడుకున్న జ్ఞానమే ఉత్తర ద్వారం. ద్వారము అనగా మనం లక్ష్యాన్ని చేరడానికి సాధనము. మన లక్ష్యము భగవంతుడు ఉన్న లోకానికి వెళ్లడమా? చూడ డమా? భగవంతుడిని స్తోత్రం చేయడమా? భగవంతునికి సేవలు చేయడమా? భగవంతుడు ఉన్న లోకానికి వెళ్లడం దక్షిణ ద్వారం, భగవంతుడిని చూడడం తూర్పు ద్వారం, భగవంతుడిని కీర్తించడం పశ్చిమ ద్వారం, భగవంతుడిని సేవించడం అనగా కైంకర్యం చేయడం ఉత్తర ద్వారం. ఈ విషయాన్ని బ్రహ్మ పురాణం, పద్మ పురాణం, బ్రహ్మవైవర్త పురాణాలలో చాలా వివరంగా అందించారు.

వైకుంఠం చేరుకోగలగాలి అని చాలా మంది కలలు కంటూ ఉంటారు, వారి లక్ష్యం వైకుంఠాన్ని చేరడం మాత్రమే. మరి కొందరు వైకుంఠం వెళ్లాలి పరమాత్మను సేవించాలి అని కోరుకుంటారు, వీరి లక్ష్యం పరమాత్మ దర్శనం. వైకుంఠంలో స్వామి ముందర నిలబడి ఆయనను స్తుతించాలి అని మరి కొందరు కోరతారు, వారి లక్ష్యం పరమాత్మ స్తుతి మాత్రమే. ఇలాంటి వారు కాకతాము అన్ని కైంకర్యాలు పరమాత్మకే చేయాలి అది కూడా పరమాత్మ చెప్పి చేయించుకోవాలి అని కోరుకొనే వారు వేల కోట్లలో ఒక్కరు మాత్రమే ఉంటారు. అటువంటి వారి గురించే ఆండాళ్లమ్మ అంటే గోదాదేవి తిరుప్పావులో ఉనక్కే నామ్ ఆట్ చెయ్ వోమ్ అని పలికింది. అనగా నీకే మేము అంతరంగ కైంకర్యములు చేయాలి అని. అలాగే మత్తనమ్ కామంగళ్ మాత్తు అని పలికింది అనగా ఇంతకంటే వేరే కోరికలు మాకు వద్దు అని ఆండాళ్లమ్మ కోరింది. ఆండాళ్లమ్మ వైకుంఠాన్ని కోరలేదు, స్వామి దర్శనాన్ని కోరలేదు, స్వామి స్తుతిని కోరలేదు, స్వామి కైంకర్యాన్ని కోరింది. నీవేమీ వద్దయ్యా నీ కైంకర్యం చాలు అనగలగాలి. అందుకే పరమాత్మ వైకుంఠం ఇస్తానంటే హనుమంతుడు తనకు వైకుం ఠం వద్దు నీ సేవ కావాలని కోరుకున్నాడు. భగవంతుని లోకంలో ఉండడం, భగవంతుని దగ్గర ఉండడం, భగవంతుని చూడడం, భగవంతుని స్తుతించడం ఇవేమి కోరవలసినవి కావు. పరమా క ఏకాంత సేవ చేయాలి అని గాఢంగా తపించగలగడమే ఉత్తర ద్వారం. మరి తూర్పు ద్వారం, పశ్చిమ ద్వారం, దక్షిణ ద్వారం వాటిలోనూ భక్తి ఉంది, అంతో ఇంతో జ్ఞానం ఉంది.

వైకుంఠం చేరితే చాలని, స్వామిని చూస్తే చాలని, స్వామిని స్తుతిస్తే చాలని అనుకుంటారు. ఇవన్నీ శాశ్వతం కాదు. వైకుంఠ లోకం వెళితే ఎప్పుడూ అక్కడే ఉండాలని నియమం లేదు. స్వామిని చూస్తే చాలు అనుకుంటే ఒక సారి చూస్తే సరిపోతుంది. స్వామిని స్తుతిస్తే చాలు అనుకుంటే ఒకసారి మనసారా స్తోత్రం చేస్తే సరిపోతుంది కానీ స్వామికి అంతరంగ కైంకర్యం అన్ని వేళలా చేయాలి అన్న కోరికలో స్వామి లోకం, స్వామి దర్శనం, స్వామి స్తుతి, స్వామి కైంకర్యం అన్నీ ఇమిడి ఉన్నాయి. వైకుంఠం చేరడం, స్వామి దర్శనం, స్వామి స్తుతి ఏ ఒక్కసారికి ఇచ్చినా సరిపోతుంది కానీ అంతరంగ కైంకర్యం అన్ని వేళలా ఉండేది. కానీ అంతరంగ కైంకర్యం అంటే స్వామి నిద్రపోతుంటే పాద సంవాహనం చేయడం, స్వామికి చలివేస్తే దుప్పటి కప్పడం, స్వామి కూర్చుంటానంటే సింహాసనం ఏర్పాటు చేయడం అని అనుకుంటే అది పొరపాటే అవుతుంది. స్వామికి చలివేస్తే దుప్పటి కప్పడం కాక తానే దుప్పటై ఆయనని అతుక్కుని ఉండటం సేవ. దుప్పటి కప్పిన వారు కప్పి వెళ్లిపోతారు కానీ కప్పుకున్న దుప్పటి ఎప్పుడూ ఒంటిమీదనే ఉంటుంది. చందనం పూసినవారు వెళ్లిపోతారు కానీ చందనం ఒంటికే ఉంటుంది. పరుపు ఇచ్చిన వారు వెళ్లిపోతారు కానీ పరుపు స్వామికి శయ్యగా ఉండిపో తుంది. అలాగే పాదుకలు ఇచ్చినవారు వెళ్లిపోతారు కానీ పాదు. కలు పాదాలను అంటిపెట్టుకుని ఉంటాయి. మరి పాదుకలను సమకూర్చాలనా లేక పాదుకలు కావాలని కోరుకుంటామా?, చందనం పూయాలనా లేక చందనం అవ్వాలని కోరుకుంటా మా? ఏ పేరో ఏ సేవో ఏ సంబంధమో అవసరం లేదు ఎప్పుడు నీతోనే ఉండాలి, నీకు అవసరమైన ప్రతి కైంకర్యం నేనే కావాలి. అని కోరుకోవాలి. అందుకే యామున మిత్రులు స్తోత్ర రత్నంలో

నివాస శయ్యా ఆసన పాదుక అంశుక ఉపధాన శీతాతప
వారణాదిభిః శరీర భేదైః తవ శేషతాం గతః

అని చెప్పారు అనగా ఆదిశేషుడు నీవు ఉంటానంటే తాను ఇల్లు అయ్యాడు, పడుకుంటానంటే తాను పరుపు అయ్యాడు, కూర్చుంటానంటే తాను సింహాసనం అయ్యాడు, నడుస్తానంటే తాను పాదుకల య్యాడు, తలగడ కావాలంటే తాను తలగడ అయ్యాడు, కట్టుకుంటానంటే తానే వస్త్రం అయ్యాడు, చలికి దుప్పటి అయ్యాడు, ఎండకి గొడుగు అయ్యాడు. అందుకే అతనని ఆది శేషుడు అంటారు. అంటే మొదటి సేవకుడు. చలి వేస్తే దుప్పటి ఇచ్చినవాడు సేవకుడు కాదు తానే దుప్పటి కావాలి. ఇది వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారా దర్శనం.

## అంగన్ వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ 10వ రోజు సమ్మె



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడీలకు సిఐటియు నాయకులు బొత్స లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, ఏఐసిసిటియు రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, పట్టణ నాయకులు సంగం, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మద్దతు తెలిపారు. ప్రాజెక్టు లీడర్స్ మత్రాపు అలివేలు, సాలూరు గౌరీమణి, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి, ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అంగన్వాడీల ప్రదర్శన జరిగింది. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మానవహారం జరిగింది. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని నినాదాలు చేస్తూ, మా సమస్యలు పరిష్కారం అయ్యేటంత వరకు సమ్మెచేస్తామని అంగన్వాడీలు ఈ సందర్భంగా మరోమారు ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ టి.రాజేశ్వరి, బి.నీలవేణి, పార్వతి, ధర్మావతి, కే.రాజేశ్వరి, ఎం. గౌరీ, బి. శాంతి, బి.సునీత, కల్పన, జయలక్ష్మి, జ్యోతి మరియు అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-TM-WAT-02-2023
తేది: 18.12.2023

**పని పేరు:** వాల్తేరు డివిజన్ నందు ట్రాక్ సక్రమ నిర్వహణకు BCM మిషన్లు పనిచేయుట కొరకు వేర్వేరు మందపు మరియు సైజులు కలిగిన వేర్ రెసిస్టన్స్ కాంటాక్టు ప్లేట్లు మరియు ఇతర మెటీరియల్స్ తయారీ చేయుట, సప్లయి మరియు అమర్చుట.

**సుమారు పని విలువ:** ₹ 58,36,999.46. బయానా: ₹ 1,16,700.00, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 18.01.2024న 1500 గంటలు.

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇచ్చే ఇ-టెండర్లకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-909/O/23-24



**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**ఈ-ఆక్షన్ నోటీస్ నెం. బిజెడ్ఎ-13-2023-24 తేది : 20/12/2023**

PUB/1375

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు 18 సంవత్సరముల వయస్సు పై బడిన భారత జాతీయుల నుండి మరియు కంపెనీలు, ఫర్ముల నుండి విజయవాడ డివిజన్ యందు రుసుము చెల్లించి వినియోగించే క్లోక్రూం & ఎస్ఎఫ్ఆర్ కాంట్రాక్టుల కొరకు ఈ-ఆక్షన్ లీజింగ్ మాడ్యుల్ ఐఆర్ఈపీఎస్ : www.ireps.gov.in ద్వారా ప్రదానం చేయుట కొరకు ఈ-వేలం ద్వారా టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
ఈఆర్ఈపీఎస్ వెబ్సైట్ యందు ఇవ్వబడిన ఆక్షన్ చేయబడు ఆస్తుల వివరములు మరియుఈ- ఆక్షన్ షెడ్యూలు వివరమేలు దిగువ ఇవ్వబడినవి.

| కాంట్రాక్టు తరహా | వేలం యందు ఒసగబడు లాట్ల సంఖ్య | వేలం షెడ్యూల్ తేది మరియు తెరచు సమయం |
| --- | --- | --- |
| పే అండ్ యూజ్ | పే అండ్ యూజ్ టాయిలెట్లు నిడదవోలు, యలమంచిలి, గోదావరి, భీమవరం జంక్షన్, అన్నవరం, మచిలీపట్నం, కావలి, చీరాల, విజయవాడ, ఏలూరు, కాకినాడ పోర్టు రైల్వేస్టేషన్లు (11 స్టేషన్లు) మరియు గూడూరు, సామర్లకోట, & విజయవాడ స్టేషన్ల వద్ద (03 స్టేషన్లు) క్లోక్రూమ్ కాంట్రాక్టులు. | 28/12/2023 గం. 11.00లకు & 29/12/2023 గం. 11.00లకు |
| ఎస్ఎఫ్ఆర్ | నిడదవోలు, ఏలూరు, కావలి, మచిలీపట్నం, రాజమండ్రి, విజయవాడ (4 లొకేషన్లు), కాకినాడ పోర్టు, కాకినాడ టౌన్, అన్నవరం, పిఠాపురం, తెనాలి, & బాపట్ల రైల్వే స్టేషన్ల వద్ద (మొత్తం 15 లొకేషన్లు). ఏటీఎం మెషీన్లు స్టేషన్ ప్రాంగణంలో/ రైల్వే భూమి యందు స్థాపించుట, పని చేయించుట మరియు నిర్వహించుట. | 01/01/2024 గం. 15.00లకు |

ఈ-వేలంకు సంబంధించిన టైం స్లాట్లు తేదీలు ఐఆర్ఈపీఎస్ యొక్క ఈ-ఆక్షన్ లీజింగ్ మాడ్యుల్ యందు (www.ireps.gov.in) యందు లభించును. దయచేసి గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనవలెను. ఈ-వేలం సందర్భంగా ఐఆర్ఈపీఎస్ పోర్టల్ యందు ఏ విధమైన సమస్యలు తలెత్తినను రైల్వే యాజమాన్యం బాధ్యత వహించదు. బిడ్డర్లు ఐఆర్ఈపీఎస్ అప్లికేషన్ యొక్క (www.ireps.gov.in) హోం పేజి యందు ఎడమ ప్రక్కన గల నేవిగేషన్ బార్ ద్వారా లెర్నింగ్ సెంటర్ లింక్ తెరచి, చదివి తదనుగుణంగా యూజర్ మ్యాన్యువల్ ప్రకారం అర్థం చేసుకొని ఈ-వేలంలో కొనసాగవలసిందిగా సూచించడమైనది.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

A1889


## మూడవ విడత టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగంగా టిడ్కో రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రం మొత్తము మీద జనవరి 2024 నాటికి వివిధ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు అయిన విశాఖపట్నం, నెల్లూరు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా, గుంటూరు, చిత్తూరు కుర్నూల్ విశాఖపట్నం అనకాపల్లి మొదలగు పట్టణాలలో 30 వేల టిడ్కో గృహప్రవేశాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణ పై టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్), బోర్డ్ డైరెక్టర్స్, చీఫ్ ఇంజనీర్ గోపాల కృష్ణమూర్తి, మరియన్నతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో చర్చించడం జరిగింది. సమావేశంలో రాష్ట్రములో జరుగుతున్నటువంటి టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిపై సంభందిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చర్చించి, టిడ్కోహౌసింగ్ పై ప్రభుత్వము యొక్క విధానాలను మరియు ఆలోచనలను వారందరికీ తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన విధముగా ఇంకా గృహ ప్రవేశాలు చేయవలసి ఉన్నటువంటి ప్రాంతాలలో నిర్ణీత కాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో ఎప్పటికప్పుడు మాట్లాడి సమన్వయముతో సమిష్టిగా కృషి చేసి అనుకున్న లక్ష్యాలను సాధించే దిశలో కీలకపాత్ర పోషించాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేశారు. రాష్టంలో నేటివరకు గృహ ప్రవేశాలు జరిగినటు వంటి విజయనగరం, ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి వెస్ట్ గోదావరి, ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి కర్నూల్ మరియు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలలో ఇప్పటికే సుమారుగా ఏనభై ఐదు వేల గృహాలను లబ్దిదారులకు అందించడం మరియు ఈ మధ్యకాలంలో ఆయా ప్రాజెక్ట్ ప్రాంతాలలో తన పర్యటనలో గమనించిన అంశాలు, ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు మరియు వాటి నివృత్తికి తీసుకో వలసిన చర్యలు, అదే విధముగా భవిష్యత్‌లో ఇంకనూ కావలసిన అవసరాలు గురించి అడిగి తెలుసుకొని పలు కీలక సూచనలు తెలియజేయడం జరిగింది. మరియు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ అనుమతి, రాష్ట్రము లో మిగిలిన పురపాలక సంఘాలలో గృహనిర్మాణాలు ప్రగతి మీద చర్చించుట జరిగింది. విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో మెప్మా డిపార్ట్మెంట్ వారితోనూ మునిసిపల్ అధికారులతోను కలిసి సమన్వయముతో పనిచేసి ఇంకనూ బ్యాంక్ ల నుండి కోట్ల రూపాయలను లబ్ధిదారుల పేరిట ఋణ సదుపాయం కల్పించాల్సి ఉండగా ఆ మొత్తాన్ని వారి పేరిట కల్పించి ప్రభుత్వమునకు రావలసిన మూలధనం సమకూరే విధముగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరడం జరిగింది. తద్వారా ఇంకా పూర్తి చేయవలసిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను అందించే టట్లు తగు ప్రణాళికలు రూపొందించి సంభందిత ప్రగతిని సమగ్ర నివేదిక రూపములో కేంద్ర కార్యాలయానికి పంపించాలని అధికారులను కోరడం జరిగింది. తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్‌లు నాగేశ్వరమ్మ, నవరత్నాలు నోడెల్ ఆఫీసర్ విజయకుమార్, జనరల్ మేనేజర్ జి.హరనాథ్ బాబు, చీఫ్అకౌంట్స్ ఆఫీసర్ మరియు ఇతర రాష్ట్ర కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా రక్తదాన శిబిరం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గురువారం నాడు ఎంపీపీ బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమాకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొరలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత ఎంపిపి ఆధ్వర్యంలో స్థానిక గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వారంతా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఓ సంచలనమని, దివంగత మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా పరిచయమైన జగన్, తండ్రి మరణానంతరం కాంగ్రెస్‌ను ఢీ కొట్టి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ముందుకు సాగటమే తెలిసిన నేతగా పేరు సంపాదించారని సీఎం 51వ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సుకుమార్ వర్మ, పిళ్ళా రమాకుమారి తదితరులు కేక్ కట్ చేసి సీఎం 100 ఇయర్స్ అలైవ్ అంటూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంజీవని బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 64 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఎంపీపీ బోదెపు గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము, వైసిపి రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, కిరణ్, సంతోష్, మరిసీశ్వరావు, పడాల కావ్య శ్రీను, దుంగా అచ్యుత రావు, కోడిగుడ్ల రమణ, సర్పంచ్ లు పార్టీ నాయకులు దాసరి కుమార్, గణేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కూలిన బ్రిడ్జిని పరిశీలించిన ధర్మశ్రీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గ పరిధిలోగల బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేట వద్ద తాచెరు నదిపై గల బ్రిడ్జి కూలడంతో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరు అయినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా కార్యరూపం దాల్చలేదన్నారు. వెంటనే సీఎం దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామన్నారు.




# ఈ 6 పండ్లను పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టకండి విషంగా మారవచ్చు



కూరగాయలు, పండ్లను ఎక్కువకాలం ఫ్రెష్‌గా ఉంచేందుకు ఫ్రిజ్‌లో ఉంచుతాం. కానీ మనం అన్ని పండ్లు మరియు కూరగాయలను ఫ్రిజ్‌లో ఉంచలేము.

మనం కొన్ని మాత్రమే పెట్టాలి. ముఖ్యంగా పండ్లను తీసుకుంటే కొన్ని పండ్లను మాత్రమే ఫ్రిజ్‌లో పెట్టాలి. ఎందుకంటే కొన్ని పండ్లను ఫ్రిజ్‌లో ఉంచితే చెడిపోవడం లేదా విషపూరితం అవుతాయి.

ముఖ్యంగా, మీరు ఫ్రిజ్‌లో గుజ్జు పండ్లను ఉంచినట్లయితే, అవి పులిసిపోయి శరీరానికి హాని కలిగిస్తాయి. ఏయే పండ్లను ఫ్రిజ్‌లో ఉంచితే వాటిల్లోని పోషకాలు నశించి మంచికి బదులు హాని కలుగజేస్తాయో ఇప్పుడు చూద్దాం. మీరు ఇప్పటి వరకు ఆ పండ్లను ఫ్రిజ్‌లో ఉంచుతూ ఉంటే, ఇక నుండి వాటికి దూరంగా ఉండండి.

**అరటిపండు** : చాలా మంది ప్రజల ఇళ్లలో ఎప్పుడూ ఉండే ఒక పండు అరటి. ప్రధానంగా అరటిపండు కూడా అన్ని సీజన్లలో తక్కువ ధరలకు లభించే పండు. అలాంటి అరటిపండును ఎప్పుడూ ఫ్రిజ్‌లో ఉంచకూడదు.

అలా ఉంచితే అరటిపండు త్వరగా నల్లగా మారుతుంది. అలాగే అరటిపండ్ల నుంచి విడుదలయ్యే ఇథిలీన్ వాయువు ఇతర పండ్లు త్వరగా పక్వానికి కారణమవుతుంది. కాబట్టి అరటిపండ్లను ఫ్రిజ్‌లో లేదా ఇతర పండ్లతో ఎప్పుడూ ఉంచవద్దు.

**పుచ్చకాయ** : పుచ్చకాయ వేసవిలో ఎక్కువగా కొని తినే పండు. పండు చాలా పెద్దది, కోస్తే ఒకేసారి తినలేము. దీంతో చాలా మంది కట్ చేసిన పుచ్చకాయ ముక్కలను ఫ్రిజ్‌లో పెట్టుకుని తింటుంటారు.

కానీ ఇలా చేయడం తప్పు. పుచ్చకాయను ఎప్పుడూ ఫ్రిజ్‌లో ఉంచకూడదు. లేదంటే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు నశిస్తాయి. కాబట్టి తదుపరిసారి ఈ తప్పు చేయవద్దు.

**ఆపిల్:** అరటి పండు తర్వాత చాలా మంది కొనుక్కుని తినగలిగే పండు యాపిల్. ఈ యాపిల్ ధర ఎక్కువగానే ఉన్నా రోజూ యాపిల్ తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని చాలా మంది యాపిల్‌ను కొని తింటారు. ముఖ్యంగా యాపిల్ పండ్లను కొనేటప్పుడు చాలా మంది ముందుగా వాటిని ఫ్రిజ్ లో పెడుతుంటారు.

అయితే యాపిల్‌ను ఫ్రిజ్‌లో ఉంచితే అవి త్వరగా పండుతాయి. ఇందులో ఉండే క్రియాశీల ఎంజైమ్‌లు దీనికి కారణం. కాబట్టి ఎప్పుడూ యాపిల్‌ను ఫ్రిజ్‌లో ఉంచండి. వీలైతే, వాటిని కాగితంలో చుట్టండి. ఫ్రిజ్‌లో యాపిల్స్‌తో పాటు ప్లమ్స్, చెర్రీస్, పీచెస్ వంటి పండ్లను కూడా పెట్టకూడదు.

**మామిడి** : మామిడి పండ్లను ఎప్పుడూ ఫ్రిజ్‌లో ఉంచకూడదు. అలా ఉంచితే పండ్లలోని యాంటీ ఆక్సిడెంట్లు మెల్లగా తగ్గుముఖం పడతాయి. మరియు మామిడి పండ్లలోని పోషకాలు కూడా క్షీణించడం ప్రారంభిస్తాయి. కాబట్టి ఎప్పుడూ ఈ తప్పు చేయకండి.

**లిచీ** : వేసవిలో ఎక్కువగా లభించే పండు లిచీ. ఈ లిచీ పండు చాలా బలమైన రుచిని కలిగి ఉంటుంది. చాలా మంది ఈ పండు చెడిపోకుండా ఉండేందుకు కొని ఫ్రిజ్‌లో పెడుతుంటారు. మీరు ఈ పండును ఫ్రిజ్‌లో ఉంచితే, దాని పైభాగం బ్రష్ అవుతుంది. కానీ దాని లోపలి భాగం చెడిపోవడం ప్రారంభమవుతుంది. కాబట్టి ఈ పండును ఫ్రిజ్‌లో కూడా ఉంచవద్దు.

**అమ్ల ఫలాలు** : నిమ్మ, నారింజ వంటి పండ్లు పుల్లని రుచిని కలిగి ఉంటాయి. ఎందుకంటే వాటిలో సిట్రిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉండే పండ్లు చల్లని వాతావరణంలో జీవించలేవు. అలా ఉంచితే వాటిలోని పోషకాలు మెల్లగా క్షీణించడం ప్రారంభిస్తాయి.

అదనంగా, సిట్రిక్ యాసిడ్ సమృద్ధిగా ఉన్న పండ్లను ఇతర పండ్లు మరియు కూరగాయలతో ఉంచినప్పుడు, అవి ఇతర ఆహారాలు త్వరగా చెడిపోయేలా చేస్తాయి. కాబట్టి సిట్రస్ పండ్లను ఫ్రిజ్‌లో నిల్వ చేయడం మానుకోండి.

# చర్మం మరియు జుట్టు సమస్యకు సీతాఫలం ఇలా ట్రై చేయండి



సీతాఫలం భారతదేశంలో సులభంగా దొరుకుతుంది. చలికాలంలో ఈ పండు పుష్కలంగా దొరుకుతుంది. ఇది చాలా రుచికరమైన మరియు పోషకమైన పండు. అంతే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అంతే కాదు చలికాలంలో చర్మ, జుట్టు సమస్యలకు కూడా ఈ పండు ఆకులు చాలా మేలు చేస్తాయి.

ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ప్రొటీన్లు, పొటాషియం, ఫైబర్ మరియు ఇతర పోషకాలు ఉంటాయి. ఈ పండు శరీరంలో రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. సీతాఫలం మీ జీర్ణక్రియ, కంటి మరియు గుండె ఆరోగ్యానికి అవసరం.

అంతే కాకుండా సీతాఫలం ఆకుల్లో అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇందులోని పోషకాలు చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉండేం దుకు సహకరిస్తాయి. కాబట్టి సీతాఫలం ఆకులతో మీ చర్మం, జుట్టును ఎలా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చో తెలుసుకుందాం.

**జుట్టు మరియు చర్మానికి సీతాఫలం ఆకుల ప్రయోజనాలు:-**

**యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి**

సీతాఫలం మంచి ఆరోగ్య ప్రయోజనాలను అందించే పండు. దీని ఆకులలో విటమిన్ ఎ మరియు సి వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి. చర్మం మరియు జుట్టును రక్షించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. ఇది ఫేషియల్ లైన్స్ తగ్గించడంలో మరియు స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.

**చర్మ శుభ్రం చేస్తుంది:** సీతాఫలం ఆకుల్లో సహజసిద్ధమైన క్లెన్సింగ్ గుణాలు ఉన్నాయి. ఈ ప్యాక్ చర్మం నుండి మురికి మరియు అదనపు నూనెను తొలగించడంలో సహాయపడుతుంది. ఈ ఆకుల పేస్ట్ లేదా లిక్విడ్ వాటర్ కూడా చర్మాన్ని రిఫ్రెష్ చేయడానికి సహాయపడుతుంది.

**చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది:** సాధారణంగా వేడి మరియు సూర్యకాంతి చర్మం పొడిగా ప్రారంభమవుతుంది. చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సీతాఫలం ఆకులను ఉపయోగించవచ్చు. ఈ ప్యాక్ చర్మాన్ని హైడ్రేట్ చేసి చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.

**జుట్టు పెరుగుదల మెరుగుపరుస్తుంది:** సీతాఫలం ఆకుల హెయిర్ ప్యాక్ జుట్టుకు లోతైన పోషణను అందిస్తుంది. ఈ ఆకులు హెయిర్ ఫోలికల్స్ ను బలోపేతం చేయడంతోపాటు మీ స్కాల్ప్ ను హెల్తీగా మార్చేందుకు ఉపయోగపడతాయి. ఇది జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది.

**చుండ్రు నివారిస్తుంది:** సీతాఫలం ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. దీని ఉపయోగం జుట్టు మూలాలను బలపరుస్తుంది మరియు చుండ్రును నివారిస్తుంది. జుట్టుకు సహజ నూనెలు అందుతాయి. దీన్ని రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల చుండ్రు తగ్గడం ప్రారంభమవుతుంది.

**చర్మం మరియు జుట్టు కోసం సీతాఫలం ఆకులను ఎలా ఉపయోగించాలి?**

**చర్మానికి సీతాఫలం ప్యాక్:-** సీతాఫలం ఆకులను రుబ్బుకోవాలి. ఈ పేస్ట్‌ను ఒక గిన్నెలో ఉంచండి. దానికి ఒక చెంచా రోజ్ వాటర్ కలపండి. అలోవెరా జెల్‌ని మిక్స్ చేసి చర్మంపై 15 నుంచి 20 నిమిషాల పాటు అప్లై చేయాలి. ప్యాక్ ఆరిపోయాక గోరువెచ్చని నీటితో కడగాలి.

**జుట్టు పెరుగుదలకు సీతాఫలం హెయిర్ మాస్క్:-** సీతాఫలం ఆకులను రుబ్బుకోవాలి. దానికి ఒక చెంచా పెరుగు కలపండి. ఒక నిమ్మకాయ రసం జోడించండి. ఈ పేస్ట్‌ని బాగా మిక్స్ చేసి జుట్టుకు పట్టించాలి. ఈ పేస్ట్‌ను జుట్టుపై సుమారు 20 నిమిషాల పాటు అలాగే ఉంచండి. దీని తర్వాత జుట్టును నీటితో కడగాలి.

# రోజూ ఈ 6 ఆకుల్లో ఒకటి తింటే చాలు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి!




మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడం ద్వారా వర్గీకరించబడిన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు సమస్యలను నివారించడానికి జాగ్రత్తగా నిర్వహించడం అవసరం.

మధుమేహం నిర్వహణలో మందులు ముఖ్యమైన పాత్ర పోషిస్తుండగా, ఆహార ఎంపికలు కూడా అవసరం. మధుమేహం యొక్క శ్రద్ధ వహించడానికి, ప్రకృతి అనేక నివారణలను అందిస్తుంది, వాటిలో ముఖ్యమైనవి కొన్ని మొక్కల ఆకులు.

తరచుగా వంట మరియు మూలికా ఔషధాలలో ఉపయోగించే ఈ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు మెరుగైన మధుమేహ నిర్వహణకు దోహదం చేస్తాయి.

**సీతాఫలం ఆకులు** : సీతాఫలం యాంటీ డయాబెటిక్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. మీ ఆహారంలో లేదా హెర్బల్ రెమెడీగా సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

**మెంతి ఆకులు:** మెంతి ఆకులు అని కూడా పిలువబడే మెంతి ఆకులలో కరిగే ఫైబర్ మరియు సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో మరియు రక్తంలో చక్కెర పెరుగుదలను తగ్గించడంలో సహాయపడతాయి.

**కరివేపాకు** : భారతీయ వంటకాల్లో కరివేపాకు ప్రధానమైన మరియు అనివార్యమైన అంశం. సాంప్రదాయకంగా ఇది డయాబెటిస్ నిర్వహణతో ముడిపడి ఉంది. ఇవి ఇన్సులిన్ చర్యను మెరుగుపరచడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

**వేప** : ఆయుర్వేద వైద్యంలో వేప ఆకులకు రక్తంలో చక్కెరను తగ్గించే గుణాలు ఎక్కువగా ఉన్నాయి. మధుమేహం నిర్వహణకు ప్రయోజనం చేకూర్చేందుకు వీటిని హెర్బల్ టీలలో లేదా వివిధ మార్గాల్లో తీసుకోవచ్చు.

**తులసి ఆకులు:** ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరచడంలో మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిం చడంలో తులసి శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది. దీనిని హెర్బల్ టీగా తీసుకోవచ్చు లేదా ఆహారాలలో చేర్చవచ్చు.

**కొత్తిమీర ఆకులు** : కొత్తిమీర ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి, ఇవి రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. ఆహార రుచిని మెరుగు పరచడానికి మరియు పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను అందించ డానికి వాటిని వివిధ వంటకాలు మరియు సలాడ్లలో చేర్చవచ్చు.

మీ ఆహారంలో ఈ ఆకులను చేర్చుకోవడం మీ మొత్తం మధుమేహ నిర్వహణ ప్రణాళికలో భాగం కావచ్చు. అయితే, మీ నిర్దిష్ట అవసరాలు మరియు జీవనశైలికి సరిపోయే భోజన ప్రణాళికను అభివృద్ధి చేయడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించడం చాలా ముఖ్యం..

# క్రిస్మస్ సందర్భంగా ఏ వంటలు తయారు చేయాలనుకుంటున్నారు? ఇక్కడ 7 ఫేమస్ వంటలు ఉన్నాయి

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆనందించే పండుగలలో క్రిస్మస్ ఒకటి. ఇది యేసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడానికి కుటుంబాలు ఒకచోట చేరే సమయం. క్రిస్మస్ ట్రీని అలంకరించడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం నుండి కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి భోజనం చేయడం వరకు ఈ పండుగను చాలా ప్రత్యేకంగా జరుపుకుంటారు.

ఇతర పండుగల మాదిరిగానే క్రిస్మస్ కూడా రుచికరమైన వంటకాలతో జరుపుకుంటారు. రోస్ట్ టర్కీ, ప్లం కేక్, ఎగ్‌నాగ్ వంటి వంటకాలతో క్రిస్మస్ జరుపుకుంటారు.



1. **చంద్రకళ/ సూర్యకళ స్వీట్:** ఇది ఆంధ్రాలో క్రిస్మస్ సందర్భంగా చేసే తీపి వంటకం. పేరు సూచించినట్లుగా, దాని ఆకారం సూర్యుడిలా గుండ్రంగా ఉంటుంది లేదా చంద్రుడిలా నెలవంక ఆకారంలో ఉంటుంది. ఇది మైదా పిండితో తయారు చేస్తారు. మైదా పిండిని చపాతీ పిండిలా బాగా కలిపి రెండు గంటల పాటు అలాగే ఉంచాలి. తరువాత చపాతీలుగా వత్తాలి, పొరలుగా ఒకదానిపైన మరొకటి వెయ్యాలి, ప్రతి పొర మధ్యలో వెన్నను వేయండి. ఇలా చేస్తే నూనెలో డీప్ ఫ్రై చేసినపుపడు పొరలుగా ఉండమే కాకుండా చంద్రుడు లేదా సూర్యుని ఆకారంలో ముడుచుకుంటే, అది క్రంచీగా మారుతుంది. తర్వాత షుగర్ సిరప్‌లో వేసి పైన డ్రై ఫ్రూట్స్ వేస్తే రుచికరమైన చంద్రకళ / సూర్యకళ స్వీట్ రెడీ.
2. **కలకలాలు** : కలకలాలు అంటే చాలా మందికి తెలియదు. ఇది ఇంట్లో రెండు విధాలుగా తయారు చేసుకుంటారు. ఒకటి స్వీట మరొకటి రుచికరమైన కారంగా ఉండే కలకలాలు. ఇవి చేసే విధానం కూడా చాలా సులభం. గోధుమ పిండిలో మైదా పిండితో పాటు పంచదార, అరటి పండు, గుడ్డు (ఉపయోగించక పోవచ్చు) వేసి బాగా కలిపి బిస్కెట్ ఆకారంలో కట్ చేసి నూనెలో వేయించుకుంటే రుచికరమైన స్వీట్ కలకలాలు రెడీ. ఇందులో పంచదారకు బదులు ఉప్పు, కారం వేసి తయారు చేస్తే కారం కలకలాలు తయారు అవుతాయి. ఇది చాలా రుచిగా కూడా ఉంటుంది.
3. **రోజ్ కుకీలు** : గోవా యొక్క మరొక ప్రసిద్ధ సాంప్రదాయ డెజర్ట్ రోజ్ కుకీలు (అచప్పం). వీటని ఎక్కువగా క్రిస్మస్ సమయంలో చేసుకుంటారు. ఇది బియ్యపిండి, గుడ్డు, నువ్వులు మరియు పంచదారతో చేసిన పిండితో తయారు చేకుంటారు. ఈ భారతీయ స్టైల్ కుకీలు ఎక్కువగా పండుగ సీజన్‌లో తయారు చేస్తారు.
4. **ప్లం కేక్** : క్రిస్మస్ సందర్భంగా ఇంట్లోనే కేక్‌లను తయారు చేయడం ప్రత్యేకం. పండుగల సమయంలో ఎక్కువగా ప్లం కేక్‌లను ఇంట్లోనే తయారుచేస్తారు. దీనికి ఎక్కువ సమయం పట్టదు. తక్కువ సమయంలో కుక్కర్‌లో కేక్‌ను తయారు చేసుకోవచ్చు. కాబట్టి క్రిస్మస్ జరుపుకునే ప్రతి ఒక్కరూ ప్లం కేక్ కూడా చేస్తారు.
5. **పాలప్పం** : పాలప్పాన్ని అప్పం అని కూడా అంటారు. ఇది కేరళ వంటకాలలో ఒక రకమైన పాన్‌కేక్. క్రిస్మస్ వేడుకలకు ఇది ప్రధానమైన అల్పాహారం. ఇది పులియబెట్టిన బియ్యం పిండి మరియు కొబ్బరి పాలతో తయారు చేస్తారు.
6. **నాన్వెజ్** : క్రిస్మస్ సందర్భంగా చాలా మంది ఇళ్లలో మాంసం వండుకోవడం సర్వసాధారణం. పండగలో చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, చికెన్ గ్రేవీ, చికెన్ ఫ్రై, మటన్ కబాబ్ అన్నీ చాలా స్పెషల్.
7. **డక్ మోయిల్** : ఈ వంటకం మహారాష్ట్రలోని ఆంగ్లో-ఇండియన్ కమ్యూనిటీ నుండి వచ్చింది. ఈ వంటకం బాతు మాంసంతో తయారు చేయబడింది. ఇది బ్రెడ్, రైస్, పుజియాస్ మరియు సలాడ్‌లతో వడ్డిస్తారు. మహారాష్ట్రలో, ఆంగ్లో-ఇండియన్ కమ్యూనిటీ బాటిల్ మసాలాతో ఈ వంటకాన్ని తయారుచేస్తారు మరియు ఈ వంటకం లేకుండా క్రిస్మస్ వేడుకలు పూర్తికావు.

# ఒకటి పీకేస్తే దాని చుట్టూ మరిన్ని తెల్ల వెంట్రుకలు వస్తాయా? దీనిలో నిజమెంత



వయసు పెరిగే కొద్దీ ముఖం చర్మం ముడతలు పడటం జరుగుతుంది. దానితో పాటు తల వెంట్రుకలు కూడా నెరుస్తాయి. నల్లటి జుట్టు మధ్య అక్కడక్కడ నెరిసిన జుట్టు రావడం ప్రారంభమవుతుంది. కానీ కొందరికి చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోతుంది. దీంతో నలుగురిలోకి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఒకటి రెండు తెల్ల వెంట్రుకలు కనిపిస్తే వెంటనే వాటిని పీకేయాలని చూస్తారు. కానీ ఇలా తెల్లవంట్రుకలు పీకేస్తే వాటి చుట్టూ మరిన్ని తెల్లవెంట్రుకలు పుట్టుకొస్తాయని చాలా మంది అంటుంటారు.

వృద్ధాప్యంతో జుట్టు నెరవడం చాలా సాధారణం. కానీ వాటిని పీకేయం వలన దాని చుట్టూ మరిన్ని తెల్ల వెంట్రులకు పెరుగుతాయనేది పూర్తిగా అవాస్తవం. అయితే చిన్న వయస్సులోనే జుట్టు ఎందుకు తెల్లబడుతుందో నిపుణుల మాటల్లో మీకోసం జుట్టు పెరిగే స్కాల్ప్ భాగం మెలనిన్‌ను ఉత్పత్తి చేసే మెలనోసైట్‌లతో నిండి ఉంటుంది. ఈ మెలనిన్ జుట్టును నల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. మెలనిన్ పరిమాణం తగ్గడం ప్రారంభించినప్పుడు జుట్టు తెల్లబడుతుంది.

హెయిర్ ఫోలికల్ నుంచి ఒకే వెంట్రుక మాత్రమే పెరుగుతుంది. కాబట్టి మీరు ఒక ఒకటి లేదా రెండు తెల్లవెంట్రులకు తీసివేసినప్పటికీ ఆ ఫోలికల్ నుంచి మాత్రమే తిరిగి నెరిసిన వెంట్రుకలు పెరుగుతాయి. ఇది చుట్టుపక్కల వెంట్రుకలను ప్రభావితం చేయదు. జుట్టు దాని స్వంత పిగ్మెంట్ కణాలు చనిపోయే వరకు తెల్లగా మారదు. కాబట్టి తెల్ల వెంట్రుకలను తీసిన తర్వాత కూడా ఆ ఫోలికల్ నుంచి తిరిగి తెల్ల జుట్టు మాత్రమే పెరుగుతుంది.

వయసు పెరిగే కొద్దీ జుట్టు రాలిపోతుంది- మీరు ఈ ప్రక్రియను ఆపలేరు. కానీ ఒత్తిడి, తప్పుడు ఆహారం, రసాయనాల మితిమీరిన వినియోగం వంటి వివిధ అంశాలు చిన్న వయసులోనే జుట్టు నెరసిపోవడానికి కారణం అవుతాయి.

హెయిర్ ఫోలికల్‌లోని మెలనిన్ పూర్తిగా ఆగిపోయినప్పుడు జుట్టు తెల్లగా మారుతుంది. ఆ తర్వాత జుట్టుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జుట్టు నల్లబడటం మాత్రం జరగదు. ఆ తర్వాత జుట్టును తాత్కాలికంగా నల్లగా మార్చుకోవడానికి హెయిర్ కలర్ లేదా రూట్ టచ్ అప్ చేయడం వంటివి చేసుకోవాలి.

# శీతాకాలంలో కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయా?



శీతాకాలంలో కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి వంటి సమస్యలు వెంటాడుతాయి. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు, కీళ్లలోని రక్త నాళాలు కుంచించుకు పోతాయి. దీంతో కీళ్లపై ఒత్తిడి ఏర్పడి నొప్పి వస్తుంది. అందువల్లనే శీతాకాలంలో కీళ్ల నొప్పులు పెరుగుతాయి.

శీతాకాలంలో తక్కువ సూర్యకాంతి ఉంటుంది. దీని కారణంగా శరీరంలో విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. కాల్షియం, విటమిన్ డి లేకపోవడం వల్ల కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు పెరుగుతాయి. కాబట్టి వింటర్ సీజన్‌లో కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి ప్రతిరోజూ ఈ కింది ఆహారాలు తీసుకోవాలి.

సీఫుడ్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి ఉంటాయి. ఇవి శరీరంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఏజెంట్లుగా పనిచేస్తాయి. వారానికి కనీసం 3 నుండి 4 సార్లు చేపలు తినాలి.

ప్రతి రోజూ భోజనంలో వెల్లుల్లి తినాలి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. వెల్లుల్లి తినడం వల్ల కీళ్ల నొప్పులు రాకుండా జాగ్రత్త పడొచ్చు. వెల్లుల్లి మాదిరిగానే అల్లం కూడా కీళ్ల మంటను తగ్గించడంలో సహాయ పడుతుంది. అంతేకాకుండా, అల్లం శీతాకాలంలో జలుబు, దగ్గు నుండి రక్షణ కల్పిస్తుంది. అల్లం టీ లేదా పొడి అల్లం వేడి నీటిలో కలుపుకుని తాగొచ్చు.

శీతాకాలపు ఆహారంలో డ్రై ఫ్రూట్స్‌ను చేర్చుకోవచ్చు. డ్రై ఫ్రూట్స్‌లలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. కీళ్ల నొప్పులు తగ్గడానికి వాల్‌నట్‌లు, బాదం, అవిసె గింజలు, చియా గింజలు మొదలైన వాటిని తినవచ్చు. చలికాలంలో పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవాలి. పాలు, చీజ్, పుల్లని పెరుగు తినడానికి ప్రయత్నించాలి. వాటిలో కాల్షియం, విటమిన్ డి ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

## పెదముషిడివాడలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలో అధికారుల అండ దండలతో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా సర్వే నెంబర్ 398 బచ్చల చెరువులో భారీగా మట్టి తరలింపు, స్థానిక వీఆర్వోకి ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తత్వం చేస్తున్నారు గ్రామ ప్రజలు. జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ఈ అక్రమ మైనింగ్‌కి అడ్డుకట్ట వేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

## కృతజ్ఞతాభివందనాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపోత్సవం సందర్భంగా "యువగళం - నవశకం" సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క తెలుగుదేశం సైనికులకు తెలుగుదేశం పార్టీ నాయకులు గణపతినీడి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజా, తెలుగుదేశం పార్టీ ఏలూరు అధ్యక్షులు గన్ని ఆంజనేయులు పరివేక్షణలో, చిత్తూరు, తిరుపతి, రైల్వేకోడూరు, అనంతపురం, ఆదోని, నెల్లూరు, మాచర్ల ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లలో విజయనగరం విచ్చేసిన 7000 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆత్మీయతతో ఆహ్వానం పలికి వారందరిని ఇక్కడి నుండి సభా వేదిక సమీపంలో గల కళ్యాణ మండపాలకు, వాహనాలు ఎర్పాటు చేసి అక్కడి నుండి సభా స్థలం వద్దకు తీసుకువెళ్ళి, సభ ముగిసిన తర్వాత అంతే శ్రద్ధతో సురక్షితంగా తిరిగి విజయనగరం రైల్వే స్టేషన్‌కు తీసుకువెళ్లేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించిన తెలుగుదేశం మిత్రులకు, సిబ్బందికి తెలుగుదేశం పార్టీ నాయకులు గణపతినీడి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన సంబరాలు



తిరుపతి, (విశాఖ సమాచారమ్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఢిల్లీలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహచర పార్టీ ఎంపీలతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ 'గౌరవ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో కొలువయ్యారని "జననేత మళ్ళీ మళ్ళీ ఆయనే మననేత" అంటూ మరోమారు కూడా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వస్తుంద'ని అన్నారు.

## టాక్సీ డ్రైవర్లకు యూనిఫామ్‌లను అందజేసిన ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్)



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజలకు అనునిత్యం సేవలందించే ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం వి ఆర్) తనదైన శైలిలో విశాఖ ఎయిర్ పోర్ట్, రైల్వే స్టేషన్ నందు సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక డ్రైవర్ల తాలూకా సాధక బాధలను కళ్ళారా చూసి చలించిపోయారు. దీనిలో భాగంగా అక్కడ డ్రైవర్ వృత్తిలో ఉంటున్న సుమారు 100 మందికి యూనిఫారమ్‌లను అందించారు. ఈ విధమైన సేవను చూసి స్థానిక డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతవరకు మమ్మల్ని ఎవ్వరూ గుర్తించలేదని, మొదటిసారిగా ఎం వి ఆర్ మాత్రమే ఈ విధమైన కార్యక్రమాన్ని చేపట్టారని విశాఖపట్టణం ఎయిర్ పోర్టు ప్రీపెయిడ్ టాక్సీ ఓనర్స్ కం డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు అక్షరం రైటర్ అండ్ ఫిల్మ్ డైరెక్టర్ బాబా తెలియజేశారు. ఇటువంటి దయా హృదయం కలిగిన వ్యక్తి రాజకీయాల్లోకి రావాలని కోరారు. తమకు సహాయం అందించేందుకు అనకాపల్లి నుంచి వచ్చి మమ్మల్ని అందరినీ పేరుపేరునా పలకరించి మాకు ఈ విధమైన సహాయం అందించినందుకు డ్రైవర్లందరూ ఎంవిఆర్‌కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ మేరకు అసోసియేషన్ తరపున డ్రైవర్లందరూ ముత్యాల వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పాదయాత్ర ప్రతి అడుగు భరోసా కల్పించింది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): లోకేష్ పాదయాత్ర కుప్పం నుండి ప్రారంభమై చిత్తూరు జిల్లా దాటకముందే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి లోకేష్ యువగళం పాదయాత్ర ఉపయోగపడిందని, టిడిపి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం విజయదుందుభి మోగిస్తుందని, అధికార వైసీపీకి పోలిపల్లి యువ గళం సభ వైసిపి నాయకుల గుండెల్లో దడ పుట్టిస్తుందని అన్నారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పార్లమెంట్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వైసీపీపై విమర్శలు గుప్పించారు. ప్రతి నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ తన మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెత్తించారని, వైసిపి ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేశారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరిన విషయం అందరినీ ఆకట్టుకుందని పాదయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, యువతి యువకులకు, అభిమానులకు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి విశేషమైన స్పందన వచ్చిందని, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నారా లోకేష్ కాబట్టి, వైసిపి ఆయన వ్యక్తిత్వం పైన, భాష పైన హేళనలు చేసి, చులకన చేసే కుట్రకు పూనుకున్నారని, రాజకీయ నిప్పుల కొలిమిలోకి నెట్టి వినోదాలు చేసుకున్నారని, ఇప్పుడు అది యువగళమనే ఆయుధంలా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని దహించి వేసేందుకు సిద్ధమైందని, పాదయాత్రను ఎలాగైనా అడ్డుకునేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని, పోలీసులను ఉసుగొల్పి, అక్రమ కేసులు బనాయించారని, వీధి రౌడీలతో అల్లరి సృష్టించేందుకు పూనుకున్నారని, ఆఖరికి యువగళం సిబ్బందిపై దాడి చేయించారని, అక్రమ కేసులు పెట్టి చివరకు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించడం ద్వారా పాదయాత్రను నిలిపివేసి తాడేపల్లి ప్యాలెస్ శునకానందం పొందిందని వెంకటరావు విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల ఎనిమిది మాసాలు అయినప్పటికీ ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి తీసుకు రాలేదని, ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదని పైగా 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, ఆరు లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటనలు చేశారని ఒక్క ఉద్యోగం రాలేదని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్ లో నిరుద్యోగంతో దేశంలో ఏపీ ప్రథమ స్థానంలో నిలబెట్టారని, 1745 మంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 20 లక్షల కోట్లు పెట్టుబడులు, 30 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకుందని, సుమారు పది లక్షల మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పించిందని, ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 17,591 ఉద్యోగాలు ఇచ్చామని నారా లోకేష్ ప్రతి సభలో వైసీపీ వైఫల్యాలను ఎండగడుతూ అబద్ధాలు మోసాలు, దాడులు కుంభకోణాలు, భూ కబ్జాలు ప్రజలకు వివరిస్తూ, కుప్పం నుండి ప్రారంభమైన పాదయాత్ర 3132 కిలోమీటర్లు 226 రోజులు 97 నియోజకవర్గాలలో యువగళం నిర్వహించి పోలిపల్లి బహిరంగ సభ ద్వారా జగన్ రెడ్డికి ఓటమి తప్పదని హెచ్చరిస్తూ పార్టీ శ్రేణులకు జనసేన శ్రేణులకు ఎన్నికల్లో విజయం తధ్యమని పార్టీ అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణ, మనోహర్ భరోసా కల్పించారని, బహిరంగ సభను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారని వెంకటరావు అన్నారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ నోబుల్ టీచర్స్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల వై.సి.పి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఆధ్వర్యంలో గురువారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిటి, సంక్షేమ పథకాల రారాజు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు విచ్చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, వసతి గృహాల్లో పండ్లు, బ్రెడ్‌లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నారని, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి సంక్షేమ పథకాలకు నాంది పలికితే, నేడు తండ్రికి తగ్గ తనయుడిగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వై.యస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు అని, గత ప్రభుత్వంలో చూస్తే ఎవరికైనా పెన్షన్ కావాలన్నా రేషన్ కార్డు కావాలన్న, కార్పొరేషన్ లోన్ కావాలన్నా, హౌసింగ్‌లోన్ కావాలన్నా ఆ పార్టీకి సంబంధించిన నాయకులు ఇంటి చుట్టూ కాళ్లరిగేలా, చెప్పులరిగేలా తిరిగితే ఎవరికో అదృష్టం ఉన్నవారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందడం జరిగేదని, కుల మత ప్రాంతీయ రాజకీయ భేదం లేకుండా అర్హతను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని గ్రామ వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు గారు, మండల కె.సి.ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంచావారి గౌరీపరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరించిన రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రఖ్యాతిగాంచిన కుంచావారి శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవం ఈ నెల 23న అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ఉత్సవ కమిటీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఉత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ గురువారం ఆవిష్కరించారు. ఉత్సవానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా ఉత్సవాన్ని తిలకించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు రత్నాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం.వీరభద్రరావు (అబ్బులు), కుంచా చిట్టిబాబు, కుంచా చిన్ను, కోటిపల్లి శ్రీను, సిలపరశెట్టి బాబీ, మొల్లి రమణబాబు, విల్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు శుభవార్త

విజయనగరం: అనేక డిమాండ్లతో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, అందుకోసం ఈ నెల 20వ తేదీన రెండు జి.ఓ లను విడుదల చేసినట్లు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ హెల్పర్లను అంగన్వాడీ కార్యకర్తలుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రస్తుతం ఉన్న వయో పరిమితిని 45 ఏళ్ళ నుండి 50 ఏళ్ళకు పెంచుతూ జి.ఓ నెంబర్ 44ను 20వ తేదీన విడుదల చేసిందిని తెలిపారు. అలాగే సెక్టార్ సమావేశాలకు హాజరయ్యే వర్కర్లు, హెల్పర్లకు టి.ఎ, డి.ఎలను మంజూరు చేస్తూ ఒక మెమోను కూడా జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 60 ఏళ్ళ రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్ళకు పెంచుతూ, ప్రస్తుతం ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడీ కార్యకర్తకు 50 వేల నుండి ఒక లక్షకు, హెల్పర్‌కు ఉన్నటువంటి 20 వేల రూపాయల నుండి 40 వేల రూపాయలకు పెంచుతూ జి.ఓ నెంబర్ 47ను విడుదల చేసినట్లు తెలిపారు.

## మండలస్థాయిలో పెదబోదుగల్లం విద్యార్ధినికి ప్రథమస్థానం



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నక్కపల్లిలో గత నెలలో సత్యసాయి బాబా సేవా సంస్థ వారు మండలస్థాయిలో ఆచార్య దేవోభవ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పెదబోదుగల్లం హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని షేక్ తాజున్నీషాబేగం మండల మరియు పాఠశాల స్థాయిలో ప్రథమస్థానం కైవసం చేసుకున్నట్లు నక్కపల్లి సత్యసాయి బాబా భజనమండలి నిర్వాహకులు ఎన్. విశ్వేశ్వరరావు, కొత్త భగవాన్‌లు తెలియజేశారు. పాఠశాల సహాయ ప్రధానోపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్. కుమారి ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులలో విద్యార్థిదశ నుండి నైతిక విలువలను పెంపొందించడానికి ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని మండలస్థాయిలో ప్రథమస్థానంలో ఉండడం విశేషమని వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, రమేష్ బాబు, చిన్నారావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విశాఖ పశ్చిమలో మొదలైన క్రికెట్ పోటీలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని క్రీడాకారుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్ పోటీలు గురువారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ డెవలప్మెంట్ & జాబ్స్ ఫెయిర్) మిలీనియం శ్రీధర్ రెడ్డితో కలిసి స్థానిక 89వ వార్డు చంద్రనగర్ గ్రౌండ్లో వార్డ్ అధ్యక్షులు ఐతంశెట్టి గోపి, క్లస్టర్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ, సీనియర్ నాయకులు ఆళ్ల పైడ్రాజు, మల్ల శ్రీను పర్యవేక్షణలో కేకుకట్ చేశారు. అనంతరం తొలి మ్యాచ్ బాజీ లైన్స్ మరియు అదర్శ్ నగర్ యూత్ మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్‌ను ఆడారి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం అన్నిరంగాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యువత ఆశయాలకు అనుగుణంగా ఇటీవల జాబ్ మేళా ఏర్పాటు చేసి ఆయా రంగాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఇదే తరహాలో మరో జాబ్ మేళాను గోపాలపట్నం ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. క్రీడాకారులందరూ క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని ఆయన హితవు పలికారు. అనంతరం ఆడారి ఆనంద్ కుమార్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా క్రీడాకారులు పరిచయం చేసుకుని టాస్ వేసి నాయకులందరితో కలిసి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించారు. అనంతరం వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజక వర్గం పరిశీలకులు ఎస్ఏ రెహమాన్ మహిళలకు చీరల పంపిణీ చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని మ్యాచ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లు పి.వి సురేష్, ముర్రే వాని నానాజీ, సీనియర్ నాయకులు ఐటంశెట్టి కోటి, గొర్లె అప్పలస్వామి నాయుడు, గునిశెట్టి శ్రీనివాసరావు, అంగా రాంప్రసాద్, మోదాతుల సురేష్, ఆల్ఫా కృష్ణ, చుక్క ప్రసాద్ రెడ్డి, శ్రీదేవి వర్మ, వివిధ వార్డులకు చెందిన కార్పొరేటర్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, జే.సి.ఎస్. సైన్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలి




విజయనగరం: ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని అధికారులను, జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఆదేశించారు. ఆయన గురువారం జిల్లాలో పర్యటించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన సవరణ ప్రక్రియ గురించి ముందుగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. దీనిపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను శ్యామల రావు తిలకించారు. వివిధ అంశాలపై ఇఆర్ఓలను ప్రశ్నించారు. ఫారాల పరిశీలన, ఇపి రేషియో, జెండర్ రేషియో, డూప్లికేట్ ఓట్లు, తొలగింపులు, మార్పులు చేర్పులు తదితర అంశాలపై ఆరా తీశారు. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. వాటిపై తీసుకున్న చర్యలను ఆరా తీశారు.

**ధరఖాస్తుల తనిఖీ**

ఫారమ్ 6,7,8 తదితర దరఖాస్తులను పరిశీలకులు శ్యామలరావు తనిఖీ చేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచీ హాజరైన బిఎల్ఓలు, ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారుల సమక్షంలో దరఖాస్తుల పరిశీలన జరిగింది. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత బిఎల్ఓలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అన్ని వివరాలను పూర్తిగా నమోదు చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ ఖచ్చితమైన నివేదికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా తప్పులు దొర్లితే నియోజకవర్గాల ఇఆర్ఓలు, ఏఈఆర్ఓలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇఆర్ఓలు డి.వెంకటేశ్వర రావు, సుదర్శన దొర, నూకరాజు, సుధారాణి, ఎంవి సూర్యకళ, బి.శాంతకుమారి, ఎ.సాయిశ్రీ, ఏఇఆర్ఓలు, డిటిలు పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయి తనిఖీ**

బొండపల్లిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా పరిశీలకులు జె.శ్యామలరావు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయన బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆరా తీశారు. చేర్పులు, తొలగింపులపై ఓటర్లను ప్రశ్నించారు. ధరఖాస్తులను పరిశీలించారు. బిఎల్ఓలు ఓటర్లకు ఇచ్చిన రశీదులను, డెత్ సర్టిఫికేట్లను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో విజయ నగరం ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, గజపతి నగరం ఇఆర్ఓ డి.వెంకటేశ్వర రావు, బొండపల్లి తాశిల్దార్ డి.ప్రసాద్, డిప్యుటీ తాశిల్దార్ కె.సతీష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు జగనన్న విదేశీ విద్యా దీవెన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా అవకాశం కల్పిస్తున్నదని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో గల టాప్ 50 విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఇతర కోర్సులలో విద్యను అభ్యసించే వారికి శతశాతం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన విద్యార్థులు అమెరికాలో (యూఎస్‌ఏ) కార్నర్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్ ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ కోర్సు చదువుతున్న సుదీపకు (ఓ బి సి) రూ.13,78,666/-లు. కజకిస్తాన్‌లో అల్ ఫరాబి నేషనల్ యూనివర్సిటీలో చదువుతున్న బొడ్డు దీన రాచెల్ (ఎస్. సి.) కు రూ.6,00,400/-లు మొత్తం రూ.19 లక్షల 79 వేల 068/-ల చెక్కును అందజేశారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీకి తయారవుతున్న మొల్లి మధు, పోలి ప్రతాప్, గన్నంరాజు సత్య శివరాం, రాజవంశీ, కొరుప్రోలు సత్యసాయి రాజ్, అమలకంటి కృష్ణవర్ధన్‌లకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున రూ.4 లక్షలు చెక్కును అందజేశారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారు, బీసీ ఎస్సీ.ఎస్.టి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకో వలసిందిగా కోరారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా బుధవారం ప్రారంభించారు.

## జనవరి 5న ఓటర్ల జాబితా తుది ప్రచురణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుది జాబితా విచారణ తరువాత మరలా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జరిగిన చేర్పులు మార్పులు తొలగింపులు 90% పైగా పూర్తయ్యాయని చెప్పారు. వచ్చే నెల నుండి ఓటు హక్కు వినియోగించుకోవడంపై పౌరులందరికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. తమకు వచ్చిన 1,03,455 దరఖాస్తులలో 96,002 పరిష్కరించడం జరిగిందన్నారు. ఒకే ఇంటిలో పదికి మించి ఓటర్లు ఉన్న 1822 ఇళ్లకు సంబంధించి 27,206 ఓటర్లకు 16,056 మంది నిజమైన ఓటర్లుగా గుర్తించి 11,150 మంది నుండి దరఖాస్తులను స్వీకరించామనీ వాటిలో 11,114 మంది పేర్లు ఈ.ఆర్.వో. నెట్‌లో సవరించడమైందని కేవలం 36 మాత్రమే గుర్తించ వలసి ఉందని వెల్లడించారు. జంక్ క్యారెక్టర్లలో 1573కి 1527 నవీకరించమైనదని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. రామకృష్ణ (వైసిపి), పి.నాగేశ్వరరావు (బిజెపి) బి. శ్రీనివాసరావు(టిడిపి), ఎస్వీవి రామచంద్రరావు (బీఎస్పీ), కే.హరినాథ బాబు (ఆప్ ఆద్మీ), ఎన్నికల భాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, ఎస్,ఏ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో జిల్లా జట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ పురుషుల 41 వ సీనియర్ టెన్నికోయిట్ పోటీలు శ్రీకాకుళం జిల్లా పాతపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరుగుతాయని టెన్నికోయిట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వై.డి రామారావు, కే ఎస్.వి. సత్యనారాయణ తెలిపారు. క్రీడాకారులను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్టు తెలిపారు. పోటీలలో పాల్గొనే విశాఖపట్నం జిల్లా (స్త్రీ) సీనియర్ జట్టు ఎస్.పల్లవి శ్వేతా శ్రీ, టి బంగారమ్మ, కే దుర్గా మయి, బి గ్రీష్మ, జి స్వాతి, పురుషుల జట్టు. టీవికే అప్పారావు, ఆర్. గురుచరణ్, జి అశ్లేష్ కుమార్, జీ.రాకేష్ భార్గవ, పి.ఉదయ్ కిరణ్ పాల్గొంటారని వారు తెలిపారు.

## 'ఆడుదాం ఆంధ్ర' విజయవంతంగా నిర్వహించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈనెల 26 నుండి ఫిబ్రవరి 10 వరకు నిర్వహించే "ఆడుదాం-ఆంధ్ర" క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడ నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడీ, ఖో ఖో వంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రోత్సహించడంతో పాటు ప్రతిఒక్కరికీ ఆరోగ్యంపట్ల అవగాహన కలిగించేందుకు పోటీలు ఉపయోగపడతాయన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో అంబాసిడర్ల ను కూడా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆయా క్రీడా పోటీలకు సంబంధించిన కిట్లను కూడా ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో పాల్గొని గెలుపొందిన వారు మండల స్థాయిలో ఆ తర్వాత నియోజకవర్గం, జిల్లా రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఈనెల 26 నుంచి నిర్వహించే ఆడుదాం ఆంధ్ర ప్రణాళికాబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు తాడేపల్లి నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎ. హేమంత్, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీష రాణి, డిఎస్‌డిఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బంగారయ్య ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సీఎం పుట్టినరోజు వేడుకలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డా॥బంగారయ్య ఆధ్వర్యంలో సీఎం వై. యస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులందరూ చదువులో ముందుండి గొప్పగా రాణించాలని అందుకు మన సీఎం జగన్ విద్యార్థుల కోసం మంచి మంచి పథకాలు అమలు చేసారని, మీరంతా బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని అన్నారు. డాక్టర్ బంగారయ్య మాట్లాడుతూ ముందుగా మన రాష్ట్రానికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో నడుపుతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. యస్. జగన్ మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు గొప్ప ఉన్నతమైన చదువులు చదువుకుని మన రాష్ట్రానికి, దేశానికీ మంచి గుర్తింపు తేవాలని పేద విద్యార్థులు కూడా గొప్ప ఉన్నతమైన చదువులు చదివి ప్రయోజకులు కావాలని మన ముఖ్యమంత్రి జగన్ అమ్మవడి, విద్యాకనుక, విద్యా దీవెన, వసతి దీవెన మొదలైన పథకాలు ప్రవేశపెట్టి మనకు ఎంతో మేలు చేస్తున్నారు. కనుక మీరంతా మంచిగా చదివి ఒక ఉన్నతమైన స్థానంలో స్థిరపడి పదిమందికి మీరు ఒక ఆదర్శంగా నిలవాలని విద్యార్థులందరికీ డాక్టర్ బంగారయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ గోసల కాసులమ్మ, కొప్పిశెట్టి హరి, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

## ఈడీ విచారణకు కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా



ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా కొట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పంపిన నోటీసులను ఆయన లెక్కచేయలేదు. ఈ నోటీసులు రాజకీయ ప్రేరేపితమని, అక్రమమని ఈడీకి ఆయన జవాబిచ్చారు. ఈ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తాను నీతినిజాయతీలతో జీవిస్తున్నానని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.

ఈ కేసుకు సంబంధించి గతంలోనూ కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు పంపింది. నవంబర్ 2న విచారణకు రమ్మని పిలవగా మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని, ఎన్నికల ప్రచారం చేయకుండా అడ్డుకోవడానికే ఈ నోటీసులు కేంద్రం ఇప్పించిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అప్పుడు విచారణకు వెళ్లలేదు. దీంతో నోటీసులు వాపస్ తీసుకున్న ఈడీ, తాజాగా గురువారం (ఈ నెల 21న) విచారణకు హాజరు కావాలని మరోమారు నోటీసులు పంపింది. అయితే, ఈసారి కూడా ఆయన విచారణకు వెళ్లలేదు.

విపాసన కోర్సుకు హాజరయ్యేందుకు కేజ్రీవాల్ పంజాబ్‌లోని ఓ మారుమూల గ్రామానికి వెళ్లారు. మరో పది రోజుల పాటు రాజకీయాలకు కేజ్రీవాల్ దూరంగా ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ కోర్సుకు హాజరయ్యేందుకు కేజ్రీవాల్ మంగళవారమే బయలుదేరి వెళ్లాల్సి ఉంది. అయితే, ఇండియా అలయెన్స్ మీటింగ్ ఉండడంతో కేజ్రీవాల్ తన ప్రోగ్రాంను గురువారానికి వాయిదా వేసుకున్నారు.

## ఘనంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో నక్కపల్లి సరిపల్లిపాలెం కొబ్బరి తోటలో వైసీపీ మండల అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి ఫోటోకు అభిషేకం పూలదండలతో అలంకరించారు. కార్యక్రమంలో నాయకులు నరసింహమూర్తి తదితరులు రక్తదానం నిర్వహించారు పేదలకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల బాబురావు, వై తాతబాబు, శేషారత్నం, మొల్లిశ్రీనూ, చంద్రరావు, వి.బాబ్జి, దోని గోపి, గొర్ల నర్సింహామూర్తి, కర్రి చినబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని వైసిపి సీనియర్ నాయకులు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహమునకు పూలమాలలు వేసి సీఎం జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేసి ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేకంగా పూజలు చేసి కార్యకర్తలు అందరూ ఆనందముగా పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పాలు, పళ్ళు పంపిణీ చేశారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు వైసీపీ కార్యకర్తలు జడ్పీటిసి కాసులమ్మ, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీ నానాజీ, కొల్లాటి బుజ్జి, అల్లాడ కొండ, బంగారు రాజు, సత్యనారాయణ, వీషం రాజు, నానాజీ, సత్తిబాబు, కృష్ణ, వెదుళ్ల రమణ, పాపారావు, హరి, కాకర వెంకట్రావు, సురేష్, అమ్మోరియ్య, తదితర కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో పళ్ళ పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం Gvmc 22వ వార్డులో పీతల గోవింద్ ఆధ్వర్యంలో 22వ వార్డు పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ పంచడం జరిగింది, అలాగే పార్టీ కార్యాలయం దగ్గర కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో మాట్లాడుతూ పీతల గోవింద్ 22 వార్డ్ అధ్యక్షులు, డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ జగనన్న ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా రావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, BLAలు, సచివాలయం కన్వీనర్లు మరియు గృహసారథులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయం దగ్గర అంగన్వాడీలు మానవహారం నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ అధ్యక్షురాలు దుర్గారాణి మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యుయిటీ అమలు కోసం పిల్లలు, గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు నిధుల పెంపు కోసం గత 10 రోజులుగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మినీలు నిరవధిక సమ్మె చేస్తున్నా జగన్ ప్రభుత్వం మొండిగా ఉందని, ఐసిడిఎస్‌కు బడ్జెట్లో నిధులు పెంచాలని, అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం చేయలేదు అన్నారు. శాంతియుతంగా దశలవారీ ఆందోళన చేసినా ప్రభుత్వ స్పందించలేదు, తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసి సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే అని వివరించార. సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులకు దిగి అంగన్వాడి సెంటర్ల తాళాలు బలవంతంగా పగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది అని వాపోయారు. జగన్ ఇచ్చిన హామీలో తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని అమలు చేయలేదు, సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా కార్మికుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు అన్నారు. అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి, కవిత, రమణమ్మ, లక్ష్మీ రాజ్యం, భవాని తదితరులు పాల్గొన్నారు.

**అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి జంటగా నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చుడండి, విలువైనబహుమతులుగెల్చుకోండి, ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!**




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్వితా రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పొలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది.

అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్అచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.

# దాతల సహకారంతో వాహన సేవలకు టీటీడీ అనుమతి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి మండలం ఉపమాక ప్రఖ్యాత పుణ్యక్షేత్రము ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవము అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములు రాపత్తు అధ్యయన ఉత్సవములకు సంబంధించి నిర్వహించబడే వాహన సేవలలో భక్తుల భాగస్వామ్యం కల్పించే ఉద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఆదేశములు ఇచ్చినట్లు దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఇన్స్పెక్టర్ కూర్మేశ్వర రావు గురువారం మధ్యాహ్నం తెలియజేశారు. దీనికి సంబంధించి విజయవాడ జోన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య ఆదేశములతో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగన్మోహన్ ఆచార్యులు ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి స్వామివారి తిరువీధి సేవలలో భక్తులు యొక్క ఆర్థిక సహాయముతో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు.

దీనిలో భాగంగా 23వ తేదీ వైకుంఠ శుద్ధ ఏకాదశి శనివారం సాయంత్రం వరుసగా 8 వాహనములలో నిర్వహించే శ్రీ స్వామి వార్ల తిరువీధి సేవకు సంబంధించి చందనాడ గ్రామానికి చెందిన గంటా శ్రీనివాసరావు దంపతులు దాతలుగా ముందుకు వచ్చారని చెప్పారు. అలాగే ముక్కోటి ఏకాదశి ద్వాదశి పర్వదినాలలో ఆలయమునకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదం అందజేయడం కొరకు ఎలమంచిలికి చెందిన నాంచారయ్య తగిన ద్రవ్యమును ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. ధనుర్మాస ఉత్సవంలో భాగంగా 30 రోజులు గోదాదేవి అమ్మవారి సన్నిధిలో నిర్వహించే విశేష ప్రసాదంలో భాగంగా దేవస్థానం పోటు వర్కరు ఇల్లింద వెంకట గోపాలచార్యులు దద్ధ్యోజనం ప్రసాదం అందజేస్తున్నట్లు వారు చెప్పారు. శ్రీ స్వామివారి తిరువీధి సేవలలో పాల్గొనే భక్తులు ముందుగా దేవస్థానం అధికారులను లేదా అర్చకులను సంప్రదించి తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు అసిస్టెంట్ గురవయ్య విజిలెన్స్ సిబ్బంది శివుడు నాయక్ దీప్తి ఇతరులు పాల్గొన్నారు.

# పెదజాలరి పేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంవీవి సత్యనారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు పెద్ద జలారిపేటలో పలు అభివృద్ధి పనులకు విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ.

గురువారం శంకుస్థాపన చేశారు. జాలరి పేటలో 84.65 లక్షల ఎంపీ నిధులు వ్యయంతో, మత్స్యకారుల వలల మరమ్మత్తులు, అదేవిధంగా కమ్యూనిటీ షెడ్ పక్కన ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు, జాలరి పేటలో కమ్యూనిటీ బిల్డింగ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని అదేవిధంగా శివ గణేష్ నగర్ వాసవానిపాలెం జాలారి ఎండ ప్రాంతంలో 97.23 లక్షల రూపాయల ఎంపీ నిధులతో వలల మరమ్మత్తులు కమ్యూనిటీ భవన నిర్మాణము, కొరకు ఈ కార్యక్రమం నిర్వహించామని ఎంవివి తెలిపారు. నిర్మాణం పనులను త్వరితగతిన చేపట్టాలని ఈ సందర్భంగా గుత్తేదారులకు ఆదేశించారు. మౌలిక వసతుల రూపకల్పన ధ్యేయంగా నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈ రత్నాకర రెడ్డి, డి ఈ ఈ శ్రీనివాసరాజు, ఏ ఈ శిరీష, వార్డు వైసిపి ఇన్చార్జ్ సూరాడ వెంకటలక్ష్మి దాస్, వాట్ అధ్యక్షుడు వాడమోదుల గణేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వసంత, పెదజాలారి పేట గ్రామ పెద్దలు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బయోకెమిస్ట్రీలో స్మారకోపన్యాసం నిర్వహణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఆచార్య టి.ఎం రాధాకృష్ణ, టి.ఎం భారతి స్మారకోపన్యాసాన్ని రీసెంట్ ట్రెండ్స్ అండ్ డెవలప్మెంట్స్ ఇన్ బయోకెమిస్ట్రీ అంశంపై గురువారం ఉదయం ఏయూ టి.ఎల్.ఎన్ సభామందిరంలో నిర్వహించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్(బెంగళూరు) పూర్వ సంచాలకులు, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ చైర్ ప్రొఫెసర్ పద్మభూషన్ అవార్డు గ్రహీత ఆచార్య పి. బలరామ్ ముఖ్య అతిథిగా హాజరై 'ది ఎవల్యూషన్ ఆఫ్ బయోకెమిస్ట్రీ అండ్ ద బర్త్ ఆఫ్ బయాలజీ' అంశంపై ప్రసం గించారు. ముందుగా ఆచార్య టి.ఎం రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆచార్య టి.బలరామ్ మాట్లాడుతూ బయాలజీ, కెమిస్ట్రీల నుంచి బయోకెమిస్ట్రీ రావడం, తరుపది కాలంలో బయో టెక్నాలజీ వంటి నూతన శాఖలు ఏర్పడటం తదితర అంశాలను వివరిం చారు. ఆచార్య టి.ఎం రాధాకృష్ణన్ ఐఐఎస్సి పూర్వవిద్యార్థి కావడం గర్వకారణమన్నారు. 1921 నుంచి బయోకెమిస్ట్రీ మన దేశంలో బోధనలో ఉందని, 1960 తరువాత దేశ వ్యాప్తంగా విభిన్న విశ్వవిద్యాలయాలు దీనిని బోధించడం ప్రారంభించాయని, వీటిలో ఏయూ ఒకటి కావడం గర్వకారణమన్నారు. ఏయూని గతంలో తాను సందర్శించిన సందర్భాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏయూలో రీసెర్చ్ లాబరేటరీలు, స్టార్టప్ ఎకో సిస్టం అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచిన విధానం వివరించారు. నేడు 57 దేశాల నుంచి వెయ్యిమందికి పైగా విద్యార్థులు ఏయూలో ఉన్నత విద్యను అభ్యసించడం ఏయూ అనుసరిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు.

అనంతరం వర్సిటీ తరపున ఆచార్య పి.బలరామ్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ఏయూ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య జి.సుభాషిణి దేవి, ఆచార్య టి.రాఘవ రావు, విశ్రాంత ఆచార్యులు, కె.పి.జె హేమలత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ పూర్వవిద్యార్థులు, సైన్స్ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ప్రజలను నిరాశపరిచిన యువగళం సభ

## ప్రధాన సమస్యలు ప్రస్తావించని నేతలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పోలిపల్లిలో నిర్వహించిన యువగళం బహిరంగసభ ఉపన్యాసాలు విశాఖ ప్రజలను నిరుత్సాహానికి గురిచేసాయి. స్టీల్ప్లాంట్ అమ్మకం ఆపాలని 1000 రోజులుగా విశాఖలోను, రాష్ట్రంలోను ఉద్యమం జరుగుతోంది. ప్లాంట్ను ఆర్థికంగా దెబ్బతీసి ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తోంది. ఎపి పునర్విభజన చట్టం హామీలు అమలు చేయలేదు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదు. రైల్వే జోన్ నిర్మాణం ప్రారంభించలేదు. సంవత్సరానికి 5వేల కోట్లు ఆదాయాన్ని సమకూరుస్తున్న వాల్తేర్ రైల్వే డివిజన్ను రద్దు చేసి ఒరిస్సాకు తరలించారు. విశాఖ మెట్రో రైళ్ళకు నిధులు ఇవ్వలేదు. పోలవరం ప్రాజెక్టు, కేంద్ర విద్యాసంస్థల నిర్మాణాలను పూర్తి చేయలేదు. కేంద్ర బిజెపి చేస్తున్న ఈ ద్రోహంవల్ల విశాఖపట్నం, ఉత్తరాంధ్ర, రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోంది. యువగళం సభలో తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు బిజెపి ద్రోహంపై ప్రశ్నిస్తారని ప్రజలు ఆశించారు. కానీ! వీటి ప్రస్థావనే లేదు. సరికదా! ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపిని రాబోయే ఎన్నికల్లో కలిసి రావాలని ఈ సభలో ఆహ్వానం పలకడం విశాఖపట్నంతో పాటు రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం చేసే చర్య.

ఇప్పటికే అధికార వైసిపి ప్రభుత్వం పై ప్రధాన సమస్యలపై కేంద్రాన్ని నిలదీయలేక పోతోంది. కేంద్రం ముందు సాగిలపడు తోంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కన్నా తన అధికారం కోసమే జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోంది. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అమలు జరిపి ప్రజలపై పెను భారాలు వేస్తోంది. దీనికి భిన్నంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం దీని మిత్రపక్షం జనసేన కూటమి యువ గళంలో పై సమస్యలపై గర్జిస్తుందని ప్రజలు ఆశించారు. కానీ! ఈ నేతల ప్రకటనలు అధికారం సాధన కోసం ఆరాటం తప్ప ప్రజల కీలక సమస్యలపై లేదని యువగళం సభలో నిరూపించారు. బిజెపి ద్రోహంపై పోరాడకుండా ఈ పార్టీలు రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తాయో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

ప్రభుత్వరంగ సంస్థల పునాది వలనే విశాఖపట్నం మహానగరం అయ్యింది. మోడీ ప్రభుత్వం స్టీల్ప్లాంట్తో పాటు విశాఖ పోర్టు, హిందుస్థాన్ షిప్యార్డు, బిహెచ్ఇఎల్, రక్షణరంగం, బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఎల్ఐసి, ఎయిర్ఇండియా, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ఎన్టిపిసి, తదితర ప్రభుత్వరంగ సంస్థలన్నింటిపైన దాడి చేస్తోంది. విశాఖ నగర విధ్వంసానికి పూనుకున్న బిజెపికి వ్యతిరేకంగా వైసిపి, తెలుగుదేశం, జనసేన పోరాడకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రజల ప్రయోజనాలను కాపాడలేవు.

యువగళం పాదయాత్ర సందర్భంగా స్టీల్ టౌన్షిప్కి లోకేష్ వచ్చిన సందర్భంగా బ్లాస్టఫర్నెస్-3ను జిందాల్కు ధారాదత్తం చేయడంపై ఉక్కు పోరాటసంఘం నాయకులు స్పందించమని అడిగినా లోకేష్ స్పందించలేదు. కార్మికులు తీవ్ర నిరాస చెందారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపి ఎడల తమ వైఖరిని పునరాలోచించుకోవాలని, విశాఖ స్టీల్ప్లాంట్ రక్షణ కోసం, ఉత్తరాంధ్ర ప్రయోజనాలు, విభజన చట్టంలోని హామీల సాధన కోసం బిజెపిపై పోరాడతామని ప్రకటన చేయాలని సిపిఎం పార్టీ కోరుచున్నది.

# వినియోగదారులకు అమెజాన్ రాయితీలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వినియోగదారులకు నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్స్ వివిధ ఉత్పత్తులపై రాయితీలు అందించడం జరుగుతుందని అమేజాన్ డాట్ ఇన్ అందుబాటులోకి తెచ్చిందని ఆసంస్థ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. వివిధ ఉత్పత్తులపై కస్టమర్స్ కి 70 శాతం రకు తగ్గింపు ను అదే రోజు వినియోగదారులకు డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా కూర్చిన క్రిస్మస్ స్ఫూర్తితో మిత్రులకు బహుమతులు అందించే విధంగా డిసెంబర్ 25 వరకు స్టోర్స్ లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఫెరేరో, శామ్సంగ్, ఎస్ఇడి, స్మార్ట్ ఫోన్స్, టీవీలు, లాక్మే కెంట్, విస్తృత శ్రేణిలో ఉత్పత్తులు పై గొప్ప రాయితీలు అందించడం జరుగుతుందన్నారు.

క్రిస్మస్ పండగ పురస్కరించుకుని సౌకర్యవంతంగా బహుమతులు అందజేసే స్ఫూర్తిని అన్వేషించడం గ్రూమింగ్ ఉత్పత్తులు హ్యాండ్ బ్యాగ్లు వాచీలు దుస్తులు, సంగీతపరికరాలు కెమేరాలు, స్మార్ట్ ఫోన్లు, తదితర అలంకరణ వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు. పరిపూర్ణమైన బహుమతులు కోరుకునే వారు అమేజన్ అందుబాటులో ఉందన్నారు.

# శీతాకాలం ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పార్వతీపురం / గరుగుబిల్లి, (విశాఖ సమాచారమ్):** కాలానుగుణంగా ప్రబలే ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో మంచి ఫలితాలు ఉంటాయని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ మేరకు చిలకాం గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ టి. హేమాక్షి పలు ఆరోగ్య సమస్యలున్న వారికి తనిఖీలు చేపట్టి మందులు అందజేశారు. ముఖ్యంగా శీతాకాలంలో సంభవించే అనారోగ్య లక్షణాలు అయినటు వంటి జలుబు, దగ్గు, ఆయాసం, వాత వ్యాధులు, జీర్ణకోశ సంబంధిత సమస్యలున్న వారు ఎక్కవగా ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు. వీరికి యోగరజ గుగ్గులు, చ్యవన ప్రాస్, అగస్త్య హరితకి, అవిపతికర చూర్ణం, పంచగుణ, సైంధ్వాది ఆయిల్, జత్యాది తైలం మొదలగు ఆయుర్వేద మందులు అక్కడ ప్రజలకు ఉచితంగా అందజేయడం జరిగింది. వంద మందికి పైగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆయుర్వేద వైద్యం వాటి ఆవశ్యకత పై అక్కడ ప్రజలందరికీ అవగాహన కల్పించారు. మన భారత ప్రాచీన కాలం నుండి ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పైడితల్లి, పద్మ, రావివలస సిబ్బంది పద్మ, అనిల్, రాముడమ్మ పాల్గొన్నారు.

# తూర్పునియోజకవర్గం వైసీపీ లిక్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పెద వాల్తాయిర్,లాసన్స్ బే కాలనీ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ వైసిపి క్యాంపు కార్యాలయంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని

విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు నియోజక వర్గంలో ఉన్న స్థానికులు యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. తొలుతుగా కేక్ కటింగ్ చేసి అందరికీ వితరణ చేసారు. విశాఖ ఎయిర్ పోర్ట్ వద్ద చేరుకున్న ముఖ్యమంత్రి గౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల అభివృద్ధి తప్ప వేరొక ధ్యాస లేని నిబద్ధత కలిగిన ఏకైక ముఖ్యమంత్రి గౌరవనీయులు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అటువంటి నాయకత్వంలో పనిచేస్తున్న తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తూర్పు నియోజకవర్గంలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఆయా నాయకులు జగనన్న పై పెంచుకున్న ప్రేమతో నేడు పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఏమైనా రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున యువత రక్తదానం చేశారని, రక్తదానం చేసిన వారికి గుర్తింపు సర్టిఫికెట్లను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, గోపాలపురం పరిశీలకులు మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్, చొక్కార శేఖర రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, తూర్పు నియోజకవర్గం వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్రంథాలయానికి ఏయూ రాజనీతి ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆచార్యులు పేటేటి ప్రేమానందం 25 పుస్తకాలను బహూకరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి చేసిన ప్రజా సంకల్పయాత్రను పుస్తక రూపంలో తీసకువచ్చిన డాక్టర్ ప్రేమానందం ఈ పుస్తకాలను గురువారం ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమతకు కార్యాలయంలో అందించారు. చారిత్రాత్మంకగా నిలచిన ప్రజాసంకల్ప యాత్రలో ప్రతీ విషయాన్ని ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందని వివరించారు. వీటిని ఏయూ గ్రంథాలయలో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఈ పుస్తకాలను గ్రంథాలయానికి బహూకరించడం జరిగిందని ఆచార్య ప్రేమానందం తెలిపారు.

# విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేసిన కలెక్టర్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జి.వి.ఎం.సి జోన్ పరిధిలో గల 8వ తరగతి చదువుతున్నప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు గురువారం స్థానిక జీవీఎంసీ ఉన్నత పాఠశాల లో బై జ్యూస్ కంటెంట్ ఉన్న ట్యాబులను కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మిల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటలక్ష్మమ్మ, డిప్యూటీ డిఇఓ ఎం అప్పారావు, మండల విద్యాశాఖ అధికారులు కే చిట్టిబాబు, ఎస్ కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ బ్రహ్మాజీ, ఏడి రవి బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెహెరుడి సేవలో తరించన మెహెరా

## నర్సీపట్నం కేంద్రంలో సహవాస్



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): "నిర్మలమైన ప్రేమ సాటిలేని శోభ కలది. దాని శక్తికి సామ్యమనేదే లేదు. అది తరిమికొట్టలేని అంధకారం లేనే లేదు" - మెహెర్ బాబా.

మెహెర్ బాబా జె . ఇరానీ మొదటి రోజులలో సద్గురు ఉపాసన్ని మహారాజ్ ఆశ్రమంలో నివాసం ఉన్నారు. ఆమె అక్టోబర్ 15 - 1922లో భగవంతుడు అవతార్ మెహెర్ బాబాని మొదటి సారి సాకోరి ఆశ్రమంలో చూసారు.

రాముడికి సీత, కృష్ణడికి రాధ ఎలాగో ఈ అవతారంలో మెహెర్ బాబాకి మెహెరా అలా అ పాత్రను చేశారు అని అవతార్ మెహెర్ బాబా చెప్పారు.

మెహెరా మెహెరాబాద్ ఆశ్రమంలో చేరిన తరువాత ఆమె పోషించవలసిన పాత్రకు అనుగుణంగా బాబా ఆమెను తీర్చిదిద్దారు.

బాబా యెడల మెహెరాకున్న ప్రేమ అటువంటి ప్రేమే. బాబాను తనను తాను ప్రేమించుకునే దానికంటే మిన్నగా, తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన మెహెరా జన్మదినాన్ని డిసెంబరు 22వ తేదీన మనం జరుపుకునే సందర్భంగా ఆమె గడిపిన ప్రేమమయ, త్యాగమయ జీవితాన్ని ఒకసారి గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా మన అవతార్ మెహెర్ బాబా నర్సీపట్నం కేంద్రం, మెహెర్ నగర్, S.B.I కాలనీ, నర్సీపట్నం. 22 - డిసెంబర్ -2023 (శుక్రవారం) సాయంత్రం -06:08:00 వరుకు "ప్రత్యేక మెహెరా ప్రేమ" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెహెర్ నర్సీపట్నం సిస్టర్స్ సంకీర్తన చేస్తారు. భగవత్ ప్రేమికులు, దేవి ప్రేమికులు హాజరయ్యారు.

# ఎన్టీఆర్ వైద్యాలయం వద్ద ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు పరి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ ఆస్పత్రి వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి పార్లమెంట్ పరిశీలకు దాడి రత్నాకర్ విచ్చేసి ముందుగా కేక్ కట్ చేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి చేతుల మీదుగా హాస్పిటల్ సిబ్బందికి అల్పాహారం, లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. అలాగే గర్భిణీల వార్డులో గర్భిణీ స్త్రీలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హాస్పిటల్ లో సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాసు గారు, ఎన్.హెచ్.ఆర్.పి.ఎఫ్. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోరుబిల్లి పరి, దాడి ఈశ్వరావు, రేబాక ఇంద్ర కుమార్, మొల్లి రమణ బాబు, సిలపరశెట్టి బాబి, చిన్న అప్పలనాయుడు, ఆడారి రవి, మధు బాబు, శరగడము బాబు, వైస్ దేవుడు బాబు, కోటిపల్లి శ్రీను, కనక రావు, బొడ్డేడ సూర్య, తమ్మయ్య పేట చిన్న, పాల్గొన్నారు.

# సీఎం జగన్ జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ధ్యేయంతో సీఎం జగన్ ఎల్లవేళలా పనిచేస్తున్నారన్నారని, ఈ సందర్భంగా అనకాపల్లి ప్రజల తరపున సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రత్నాకర్ తెలిపారు.

జీవీఎంసీ 81వ వార్డు పరిధిలో కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా కేక్ కట్‌చేశారు. అనంతరం సుమారు 150 మంది పేదలకు చలికోట్లు (స్వెట్టర్లు) రత్నాకర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీలా శ్యామ్, దాడి ఈశ్వరరావు, సిలపరశెట్టి బాబీ, బొడ్డపాటి చినరాజారావు, మొల్లి రమణబాబు, పెతకంశెట్టి గోపి, భీశెట్టి వరకుమార్, కోటిపల్లి శ్రీను, కోరిబిల్లి ఆరుద్ర, ఇంటి త్రినాథ్, సూరిశెట్టి శివాజీ, సుంకర వెంకటేశ్వరరావు, కాండ్రేగుల సాంబ, విల్లూరి ప్రసాద్, దాడి గిరి, దాడి గోపి, శ్రీనురెడ్డి, చెవ్వేటి చంటి, సూరిశెట్టి బంగారు నాయుడు, కటారి దేముడు, కాండ్రేగుల శ్యామ్, ఒమ్మి శ్రీను, ఉండ్రాళ్ల కన్నారావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**80వ వార్డులో :**

జీవీఎంసీ 80వ వార్డు పరిధిలో కార్పొరేటర్ కొణతాల నీలిమాభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు రత్నాకర్ చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ డీవీ నరసింహరావు, కోరిబిల్లి ఆరుద్ర, పెంటకోట సన్యాసి నాయుడు, పీలా రాజేష్, విల్లూరి నారాయణరావు, కర్రి మోది నాయుడు, బొడ్డపాటి చినరాజారావు, మొల్లి రమణ బాబు, ఇంటి త్రినాథ్, జిగటా గణేష్, కమ్ము పరమేశ్వరరావు, మళ్ల ప్రకాష్, చదరం పరమేష్, విల్లూరి శేకణ్, మళ్ల రామ చంద్రరావు, తాతీలు, మైపాలి రవిగణేష్, ఉండ్రాళ్ల కన్నారావు, ఒమ్మి శ్రీను, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపేటలో :**

స్థానిక లక్ష్మీదేవిపేటలో డీవీఎంసీ సభ్యులు రేబాక మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు రత్నాకర్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల సీనియర్ నాయకులు రేబాక రామారావు, పండ్రాన తిమోతి, బుద్ధ పెంటారావు, ఈసరపు రమేష్, కోన సత్యనారాయణ, రేబాక ఇంద్ర కుమార్, ఉడతా రాముడు, దాడి సన్యాసిరావు, పీలా బాబు, రేబాక విజయ్‌కృష్ణ, మద్దిల అప్పారావు, గుడాల ఆనంద్, ఎంఎం యాద్రి, తదితరులు పాల్గొన్నారు.




# మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

## తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

## విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



**తేది : 21-01-2024, (ఆదివారం)**

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

**జనహిత మ్యాట్రిమోనీ**

**9393949345, 8074541283**

Compli


# విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ విష్ణుమూర్తి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అనకాపల్లి మండలం మహాత్మా జ్యోతిబాపూలె గురుకుల పాఠశాల నందు డాక్టర్ వైయస్సార్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె.విష్ణుమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు తరచుగా వచ్చే చెవి, ముక్కు, గొంతు సమస్యలపై అవగాహన, తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తలు ముఖ్యంగా చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని అదేవిధంగా చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. అనంతరం విద్యార్థులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ యువ నాయకులు డాక్టర్ కె యశ్వంత్ ,గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గురుకుల పాఠశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్ రావు, నాయుడు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


# నిర్యాణము



మా తల్లిగారైన

శ్రీమతి సూరంపూడి భాస్కరరత్నం గారు

(W/o (లేటు) శ్రీ సూరంపూడి లక్ష్మీ నరసింహారావు గారు)

(హైదరాబాదులో) పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాను.

అంత్యేష్టి కార్యక్రమములు హైదరాబాద్‌లో మా స్వగృహము Blossom Heights, near Kollur, Hyderabad, Telangana -502300 నందు జరుపబడును.

22-12-2023 (శుక్రవారం) దశాహం **(10వ రోజు)** ధర్మోదకములు.

23-12-2023 (శనివారం) **(11వ రోజు)** షోడశము

24-12-2023 (ఆదివారం) **(12వ రోజు)** సపిండీకరణము,

వైతరణి గోదానము, దశదానాలు, వైకుంఠ సమారాధన మరియు మహదాశీర్వచనములు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

ఇట్లు కుమారుడు

సూరంపూడి వీరహనుమంతరావు


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676